

# నవభూమి

## జిల్లా అనుబంధం

29 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:16

www.epaper.navabhoomi.in


# వర్ధిల్లు వెయ్యేళ్లు....
# జీవించు నూరేళ్లు...!



- ❑ ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు
- ❑ బైక్ ర్యాలీలతో హెూరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా
- ❑ రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ
- ❑ కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం
- ❑ ముగింపు రోజు విజేతలకు పొంగులేటి చేతుల మీదుగా బహుమతుల పంపిణీ

**ఖమ్మం నవభూమి బ్యూరో, అక్టోబర్28:** వర్ధిల్లు వెయ్యేళ్ళు-జీవించు నూరేళ్లు ..తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు





బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హెూరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హెర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతి పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు. ఖమ్మం,



కూసునుంచి క్యాంపు కార్యాలయాల్లో మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మద్దినేని బేబి స్వర్ణకుమారి, బాణోతు విజయబాయి, గుమ్మా రోశయ్య, హరినాథబాబు, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, కొప్పుల అశోక్, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, పంతులు నాయక్, భీమనాథుల అశోక్ రెడ్డి, లింగాల రవికుమార్, గురుప్రసాద్, మియాభాయ్, కిలారు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, కానుగుల రాధాకృష్ణ, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సహా వందలాది



మంది పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జెండా ఊపి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఖమ్మం, పాలేరు



నియోజకర్గాల్లో...ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. రామన్నపేటలో బండి మనోజ్ ఆధ్వర్యంలో బొమ్మస్వామి గుడి వద్ద రక్తదాన శిబిరాన్ని, దానవాయిగూడెంలో చల్లా కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం కైకొండాయిగూడెంలో నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో సురేష్ నాయక్ ఆధ్వర్యంలో



రక్తదాన శిబిరాన్ని, రాజీవ్ గృహకల్పలో రూరల్ మండల కమిటీ, పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బోనకల్, ముదిగొండ మండలాల్లోనూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాల పంపిణీ, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల ముగింపు రోజున విజేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

# పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్ అక్టోబర్ 28 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** తన పుట్టినరోజు సందర్భంగా సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు కూడా హైదరాబాద్ లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి జన్మదిన శు



భాకాంక్షలు తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లెందు, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# రక్తదానం ఆపదలో ఉన్న వారికి అలంబన

- ❑ ఎస్పీ రోహిత్ రాజు
- ❑ కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం






**కొత్తగూడెం అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా సోమవారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాలు లో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేయడానికి పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 130 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా, నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు జిల్లా ప్రజలు, యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి, గర్భిణీ స్త్రీలకు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను నిలబెట్టడంలో మన వంతు బాధ్యత నిర్వహించొచ్చని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే రక్తదానం చేసిన పోలీసు అధికారులు సిబ్బంది మరియు స్థానికులకు పండ్లను, బిస్కెట్ ప్యాకెట్లను పంచారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ గారితో పాటు సిఐలు, ఎస్ఐలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్, జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జననేత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన గద్దల రమేష్



**పాల్వంచ అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల లో సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా, పిడమర్తి రవి పాల్గొని మాట్లాడుతూ పేదల పెన్నిధి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకు రావడానికి ఎంతో శ్రమించి, రాష్ట్రంలో అనతి కాలంలోనే అందరు అన్నగా పిలుచుకొనే జననేత గా ప్రఖ్యాతలు సంపాదించుకున్న మంత్రి పొంగులేటి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని అన్నారు.

## జాతీయస్థాయి పరీక్షలో సత్తా చాటిన శ్రీచైతన్య విద్యార్థులు



**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 28:** ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (క్యాట్) ఒలంపియాడ్ పోటీపరీక్షలో స్థానిక మమత ఆసుపత్రి రోడనందుగల శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన 398 మంది విద్యార్థులు ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించి తదుపరి పరీక్ష 2 లెవెల్)కు అర్హత పొందారు. పాఠశాలలో 6నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మ్యాథ్స్ విభాగం(మ్యాట్) నుండి 134, ఫిజిక్స్ (ప్యాట్) నుండి 125, కెమిస్ట్రి(చాట్) నుండి 139 మంది అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఈరోజు ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్స్ శ్రీవిద్య మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో విద్యార్థులకు విద్యతోపాటు అన్ని రంగాలలో ముందుండే విధంగా శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షలో అర్హత సాధించడం హర్షణీయమన్నారు. ఇందుకు శిక్షణ అందించిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డి.జి.యం. చేతన్ మాథుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్. శర్మ, ఏడుకోండలు, నాగప్రవీణ, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, ఐ.పి.ఎల్ ఇన్చార్జ్ రాజశేఖరరెడ్డి, డీన్స్ కె.వి.ఆర్, నవీన్, ఉ పాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విఐపి స్లీప్ మ్యాట్రెస్ ఘనంగా ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ మాభూమి ప్రతినిధి-** కర్మన్ గట్టు లొ విఐపి స్లీప్ మ్యాట్రెస్ ప్రారంభోత్సవం ఏఐ సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మధుయాష్కి గౌడ్ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది మా షాపు యొక్క ప్రత్యేకతలు బోనల్ స్ప్రింగ్ ఐ రెసిలెన్స్ ఫోమ్ నాచురల్ లేటెస్ట్ అందుబాటులో ఉంటాయి షాపు నిర్వాహకులు ముస్తాక్ ఆరిఫ్ అశ్వక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సమీక్ష

- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- నవంబర్ 12న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్ ప్రారంభం
- సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ప్రకటన



**కొత్తగూడెం అక్టోబరు 28, నవభూమి ప్రతినిధి :** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి లైజన్ ఆఫీసర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని, ప్రమోషన్లు, పోస్టింగులలో ఈ వర్గాలకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం మధ్యాహ్నం జరిగిన కమిషన్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సింగరేణి సంస్థ చైర్మన్, ఎండి ఎన్.బలరామ్, కమిషన్ సభ్యులు, సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు, ఉద్యోగ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ అధికారులకు ప్రమోషన్లు కల్పించే కమిటీలలో, రక్షణ కమిటీలలో ఎస్సీ, ఎస్టీ కులాల నుంచి కనీసం ఇద్దరిని సభ్యులుగా చేర్చాలని సూచించారు. తద్వారా ఆ కులాల వారికి అన్యాయం జరగకుండా చూసి అవకాశం ఉంటుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ జాతికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన విగ్రహాలను ప్రతీ జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేయాలని, అవసరమైతే ఈ విషయంలో ప్రభుత్వం తరపున మాట్లాడి సహకరిస్తామని వివరించారు. సింగరేణి సంస్థ చైర్మన్ గా ఉన్న ఎన్. బలరామ్ ఇప్పటికే అన్ని రకాల సమస్యలను సమర్థంగా పరిష్కరిస్తున్నారని, కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలను కూడా పరిష్కరించాలని సూచించారు. అలాగే సంస్థ చైర్మన్, ఎండి ఎన్.బలరామ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కమీషన్ చైర్మన్ సూచించిన విధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సింగరేణీలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో పేర్కొన్న ప్రతి సమస్యను తాను నమోదు చేసుకున్నామనీ, నిబంధనలు మేరకు అన్ని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కమిషన్ సూచన మేరకు సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్ కార్యాలయాన్ని కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో ఏర్పాటు చేశామని, నవంబర్ 12వ తేదీన దీనిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. సమావేశం ప్రారంభంలో అన్నిఏరియాల నుంచి వచ్చిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు వివిధ రకాల ప్రమోషన్లు, బదిలీలలో ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి కలుగుతున్న ఇబ్బందులను వివరించారు. అనేక వ్యక్తిగత, ఉద్యోగ సమస్యలు కూడా కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను తిరిగి కమిషన్ వారు సంస్థ చైర్మన్ కు వివరించారు వీటిపై నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని బలరామ్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్ తో పాటు సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పర్సనల్ శ్రీ జి.వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ కో–ఆర్డినేషన్ ఎస్. డి. ఎం.సుభాని, జీఎంలు శామ్యూల్ సుధాకర్ కవిత నాయుడు, మిస్ బెనడిక్ట్ నికోలస్, ఎస్సీ చీఫ్ లైజన్ ఆఫీసర్ దుర్గం రాంచందర్, ఎస్టి చీఫ్ లైజన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య, జీఎంలు సురేష్ బాబు, బండి వెంకటయ్య, సూర్యనారాయణ, డీజీఎం పర్సనల్ అజయ్ కుమార్ ఇంకా సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల నాయకులు, ఏరియాల లైజన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదు

- రుణమాఫీ, రైతు భరోసా విషయంలో స్పష్టత ఇవ్వండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



**కొత్తగూడెం అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయగా తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. రైతాంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బటాయించి ధర్నా నిర్వహించిన అనంతరం డిమాండ్ల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాదికావస్తున్న మాఫీకి పూనుకోలేదని, కంటి తుడుపుగా లక్ష లోపు రుణాలను అనేక నిబంధనలు విధించి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన రైతు భరోసా జమ చేయకుండా కాలాయాపన చేస్తూ పరోక్షంగా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందన్నారు. తక్షణమే రైతు భరోసా జమ చేయకుంటే పెద్దఎత్తున ఆందోళను చేపడతామని హెచ్చరించారు. ధరణి పోర్టలపై అనేక ఆరోపణలు చేసి రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అందుకు తగిన విధంగా కొత్త రెవిన్యూ చట్టం తీసుకురావడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంతో సాగుదారులు అన్యాయానికి గురవుతున్నారన్నారు. పెండింగులో ఉన్న భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు పట్టాలు, అంబాసత్రం భూములు సాగుచేసుకుంటున్న పేద రిగ్గులకు పట్టాలు జారీ చేయడంతోపాటు రుణాలు రద్దు చేసి కొత్తరుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహార విధాలా చేయాలనీ, కల్తీ విత్తనాలు విక్రయించిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు. సంఘం నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, కొమరి హన్మంతరావు, గుగులోత్ రాంచందర్, నరజాతి రమేష్, యాస రోశయ్య, ఇమ్మానియల్, ఏ సీతారామిరెడ్డి, బండి నాగేశ్వర్ రావు, ఇట్టి వెంకట్రావు, శనిగరపు శ్రీను, గిరి ఇరుకులపాటి సుధాకర్, విజయ్ మోహన్, అప్పారావు పాల్గొన్నారు.



## ఖరీదు చిట్టెమ్మ దశదినకర్మ హాజరైన కొండబాల,లింగాల



**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 28 :**మండల పరిధిలోని మొలుగు మాదు గ్రామానికి చెందిన ఖరీదు చిట్టెమ్మ ఇటీవల మృతి చెందరు.సోమ వారం జరిగిన దశదిన కర్మకు తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా పరిషత్తు మాజీ చెర్మన్ లింగాల కమల్ రాజ్ హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పిచారు. కుటుంభ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మధిర మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ,భీమ వరం మాజీ ఎంపిటిసి సంక్రాంతి కృష్ణారావు, మాజీ వైస్ ఎంపీపీ సూరనేని రామ కోటేశ్వర రావు,మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబ శివరావు,మాజీ ఎంపీటీ సీలు సంక్రాంతి కృష్ణా రావు,సగ్గుర్తి కిషోరబాబు, కుడుముల మల్లికార్జున్ రెడ్డి,అయ్యవారిగూడెం సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు,యర్రమల కృష్ణారెడ్డి,కామిశెట్టి పవన్ కుమార్,మగినం పౌల్ రాజు,మాదాల వెంకటేశ్వర రావు,యన్నం శ్రీనివాస రెడ్డి,గొల్లపూడి వెంకటేశ్వర రావు,శ్రీపాలశెట్టి తిరుపతి రావు,దేవరకొండ రవి, పెనుగొండ రవి,నాగిరెడ్డి వెంకయ్య,బుడిగల్లి ప్రకాష్,జిల్లపల్లి బాబు రావు,కూరపాటి నాగేశ్వర రావు,ఎర్రి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండ ఎర్ర జెండా:సీపీఎం



**ఖమ్మం రూరల్, నవభూమి, అక్టోబర్ 28:** పేద ప్రజలకు ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని తల్లంపాడు గ్రామంలో సీపీఎం శాఖ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బండి రమేష్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేసేది సీపీఎం మాత్రమే అన్నారు. సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటం చేసేది సీపీఎం పార్టీ మాత్రమే అన్నారు. గ్రామంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, గ్రామ అభివృద్ధికై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికై భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు రూపొందించినట్లు వివరించారు. గ్రామ శాఖ కార్యదర్శిగా పల్లె శ్రీనివాసరావును ఏకగ్రీవంగా మూడోసారి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, మండల ఇన్చార్జ్ ఉరడీ సుదర్శన్ రెడ్డి, నాయకులు పి.మోహన్ రావు, యామిని ఉపేందర్, వట్టికోట నరేష్, డాక్టర్ రంగారావు, గుడిబోయిన అరవింద్, నువ్వుల నాగేశ్వరరావు, రవి, నరేష్, నాగార్జున పాల్గొన్నారు.

### రైలు కింద పడి మహిళ ఆత్మహత్య

**ఖమ్మం-నవభూమి:** ఖమ్మం-మల్లెమడుగు రైల్వేస్టేషన్ల మధ్య ఓ మహిళ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. ఖమ్మం ప్రభుత్వ రైల్వే పోలీస్‌స్టేషన్ ఎస్సై పి.భాస్కర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. నగర శివారు రామన్నపేట కాలనీకి చెందిన తురక రమాదేవి(29) కూలి పనులు చేసుకుంటూ జీవిస్తోంది. ఏడాది కిందట భర్త అనారోగ్యంతో మరణించగా ఇద్దరు పిల్లలతో ఉంటోంది. ఈ క్రమంలో ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పరుచుకున్న ఆమె ఇటీవల కూలీ పనులకు అతనితో వేరే ప్రాంతానికి వెళ్లింది. రెండు రోజుల కిందట ఇద్దరూ ఖమ్మం వచ్చి ఎవరింటికి వారు వెళ్లిపోయారు. అతను తనతో కలిసి ఉండడని మనస్తాపానికి గురైన రమాదేవి సోమవారం రామన్నపేట సమీపంలో ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడింది. జీఆర్పీ పోలీసులు వివరాలు సేకరించారు. మృతదేహాన్ని అన్నం సేవా ఫౌండేషన్ నిర్వాహకుడు అన్నం శ్రీనివాసరావు సహకారంతో ఖమ్మం సర్వజనాసుపత్రికి తరలించి భద్రపరిచారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.భాస్కర్‌రావు తెలిపారు.

# నిజం రాస్తే దాడి చేస్తారా? మరో జర్నలిస్టు వాహనంపై దాడి

- గుర్తుతెలియని దుండగుల దాడిలో ధ్వంసమైన కారు







**చర్ల అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో సీనియర్ జర్నలిస్ట్, చర్ల సీనియర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జవది మురళి కారుపై ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కారు వెనక భాగం అద్దం పగలగొట్టారు. తాను గతంలో ప్రచురించిన గుడుంబా నిషేధంపై వార్త రాసినందుకు గాను ఎవరో కక్షపూరితంగా గుర్తుతెలవని దుండగులు దాడి చేసి ఉంటారని సీనియర్ ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇదిలా ఉంటే గతంలో ప్రజా జ్యోతి విలేకరి ఇంటిపై రాళ్లదాడి చేసిన ఘటన చూశాం. ఇలా చెప్పుకుంటూ వెళ్తే మొన్న ఇల్లెందు రిపోర్టర్ పై దాడి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అసలు ఏం జరుగుతుంది. విలేకరులని టార్గెట్ చేసుకొని అక్రమార్కులకు? అడ్డొస్తున్నారని ఇలా దాడి చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రజలు ప్రశ్నార్థకంలో ఉన్నారు. ప్రజా శ్రేయస్సు కోరే విలేకరులపై దాడి జరిగితే మాలాంటి పేద ప్రజల పరిస్థితి ఏంటో అని ఊహించుకోలేమంటూ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. దీనిపై సర్వత్ర అనుమానాలు వెలువవుతున్నాయి. అయినా చర్ల మండలంలో గుడుంబా గంజాయి విపరీతంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతూ యువతను టార్గెట్ చేస్తూ కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. అలాంటి ప్రాణాంతక నిషేధిత వ్యాపారాల పై వార్తలు రాస్తే దాడి చేస్తారా? ఇది ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా ఉందా ప్రశ్నిస్తే ప్రాణానికి ముప్పు చేయాలని చూస్తారా. ఎంతమందిని కట్టడి చేస్తారు ఎందరిపై దాడి చేస్తారు చేసే అక్రమ వ్యాపారాలపై ప్రశ్నించడం తప్ప జర్నలిస్టులపై ఎందుకింత కక్ష ఎవరికోసం యువతని పెడదారి పట్టిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తూ విధ్వంసాలు సృష్టిస్తూ పబ్బం గడుపుకునేది అక్రమార్కులకు కొమ్ము కాస్తుంది ఎవరు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు జర్నలిస్టులు పలు సామాజిక సంఘాలు నాయకులు కోరుచున్నారు.

# రుణమాఫీని తక్షణం అమలు చేయండి

- ఖరీఫ్ సహా రైతు భరోసాను విడుదల చేయాలి
- సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 28:** రైతు రుణమాఫీ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాత్సర్యం చేయడమే కాకుండా దాటవేత ధోరణిని అవలంభిస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. రుణమాఫీ విషయంలో గందరగోళం నెలకొందని లక్ష లోపు రుణమున్న రైతులకు కూడా మాఫీ వర్తించలేదని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సిపిఐ ఆధ్వర్యంలో -రైతుల రుణమాఫీని తక్షణం పూర్తి చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేస్తామని హామీ "ఇచ్చిందని కాని ఆ హామీని అమలు చేయడంలో విఫలం చెందుతుందన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారు రుణమాఫీ -విషయంలో వాయిదాలు వేస్తూ రావడం రైతులను ఆవేదనకు గురి చేస్తుందన హేమంతరావు తెలిపారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు వాస్తవ - పరిస్థితులకు భిన్నంగా ఉందని, రేషన్ కార్డు లేని వారికి కుటుంబ సభ్యుల గుర్తింపు ప్రక్రియ పూర్తయి నెలలు గడిచినా రైతుల ఖాతాల్లో - రుణమాఫీ జమ కాలేదన్నారు. 2018కు ముందు రుణం తీసుకుని రీ షెడ్యూల్ కాని రుణాలకు కూడా మాఫీ వర్తింపజేయాలని ప్రకృతి - వైపరీత్యాలు, వ్యవసాయంలో నష్టాల కారణంగా వ్యవసాయ రుణాలను చెల్లించలేకపోయారని వీటిని కూడా పరిగణలోకి తీసుకోవాలని హేమంతరావు విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా విషయంలో ఎకరాకు రూ. 15 వేలు ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని కాని వర్షాకాలం పంటకు సంబంధించి భరోసా ఇవ్వకపోవడాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. వానాకాలం యాసంగి పంటలకు కూడా రైతు భరోసాను అమలు చేయాలని ఆయన కోరారు. సన్న వడ్లకు మాత్రమే రూ.500 బోనస్ ను వర్తింపజేస్తున్నారని అలా కాకుండా దొడ్డు వడ్లకు సైతం రూ.500 బోనస్ ను వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు, పంటల బీమా, రైతు బీమాను పకడ్బందీగా =అమలు చేయాలని పంటల బీమా లేని కారణంగా ఇటీవల కురిసిన వర్షాలకు అపార నష్టం వాటిల్లిందని రైతులు కోలుకోలేనివిధంగా -దెబ్బతిన్నారని అదే బీమా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని హేమంతరావు తెలిపారు. రుణమాఫీని తక్షణం రైతుల ఖాతాల్లో జమ చేయాలని -లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని -వ్యవసాయ రంగం రోజు రోజుకు సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని హేమంతరావు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి డాసురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి "గోవిందరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, బిజి క్లెమెంట్, మిడికంటి వెంకటరెడ్డి, మేకల శ్రీనివాసరావు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, రామ్మూర్తి, ఏపూరి రవీంద్రబాబు, యడ్లపల్లి శంకరయ్య, నానబాల రామకృష్ణ, రమేష్, పుచ్చకాయల సుధాకర్, వెంకట నర్సయ్య, కూచిపూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకులు చారుగుండ్ల జగన్నాథం మృతి



**జూలురుపాడు,అక్టోబర్ 28 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చారుగుండ్ల జగన్నాథం సోమవారం తెల్లవారు జామున ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ పార్టీల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలతో స్నేహ సంబంధాలు కలిగి ఉన్నారని, గ్రామ అభివృద్ధి విషయంలో ముందు వరుసలో ఉండేవారని ఆయన మృతి కుటుంబానికి తీరని లోటని సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడిగా పసుమర్తి చందర్‌రావు

## చందర్‌రావుకు శుభాకాంక్షలు తెలియజేసిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క



**ఖమ్మంనగరం, నవభూమి, అక్టోబర్28:** సోమవారం ఖమ్మం గుట్టల బజార్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణం నందు గల ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యాలయం నందు జరిగిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభకు నూతన అధ్యక్షునిగా ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో కల్లూరు పట్టణానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో పసుమర్తి చందర్ రావును శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సముద్రాల పురుషోత్తం , ఖమ్మం పట్టణ సీనియర్ పాత్రికేయులు రాయల బసవేశ్వరరావు, ఖమ్మం జిల్లాలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా అన్నదానం




**ఖమ్మంనగరం, నవభూమి, అక్టోబర్28:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్మార్ట్ కిడ్జ్ స్కూల్ అధినేత చింతనిప్పు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని అన్న క్యాంటీన్ ద్వారా సుమారు 500మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన పుట్టిన రోజున సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

# ఐఎంఏ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ బొల్లికొండ

■ **అభినందించిన పలువురు ప్రముఖులు**



**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 28:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ఖమ్మంకు చెందిన డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ కోటి సెంటర్ లోని ఐఎంఏ హాల్ లో ఐఎంఏ రాష్ట్ర కమిటీ సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. కూసుమంచి మండలం చేగమ్మ గ్రామానికి చెందిన శ్రీనివాసరావు తన తండ్రి బొల్లికొండ నాగయ్య ప్రభుత్వ ఉద్యోగి అయినందున వారు ఖమ్మంలో నివాసం ఉన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ విద్యనభ్యసించి ఆ తర్వాత పీజీ పూర్తి చేశారు.

**ఒదిగి ఎదుగుతున్న డాక్టర్ శ్రీనివాసరావు**

1999లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా బాధ్యతలు చేపట్టి. ఆర్థో స్పెషలిస్ట్ గా వైద్య సేవలు అందించారు. ఆ తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ ఎంఓగా నాలుగు సంవత్సరాలు విశేషమైన సేవలు అందించి ప్రభుత్వ జిల్లా ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడిగా జిల్లా అధ్యక్షులుగా విశేషమైన సేవలు అందించారు. 2000 సంవత్సరంలో జిల్లా ఐఎంఏలో సభ్యుడిగా చేరి జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కమిటీలు మంచి పేరు సంపాదించారు. ఆ తర్వాత కాలంలో నాలుగు సంవత్సరాల పాటు ఐఎంఏ జిల్లా కార్యదర్శిగా పనిచేసే, ఆ తర్వాత ఒక సంవత్సరం పాటు ఐఎంఏ జిల్లా అధ్యక్షులుగా సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వహించారు. తర్వాత వర్కింగ్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతూ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు సేవలను గుర్తించిన ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఆదివారం జరిగిన ఆ కమిటీ సమావేశంలో నిర్వహించిన ఎన్నికలలో శ్రీనివాసరావు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడిగా పేద ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తూ సామాజికపరంగా తన సేవలను లైన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్నారు. వైద్య పరంగా పేద ప్రజలకు సేవలు అందిస్తూ, ఐఎంఏ లో కీలక బాధ్యతలు నెరవేరుస్తూ ఖమ్మం లయన్స్ క్లబ్ సభ్యుడిగా చేరి పేద ప్రజలకు సామాజికపరంగా మరిన్ని సేవలు అందిస్తున్నారు. 2024లో ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ బొల్లికొండ బాధ్యతలు చేపట్టి ఇటీవల కాలంలో మున్నేరు వరద ముంపుకు గురైన ఖమ్మం ప్రజలను తమ అక్కున చేర్చుకున్నారు. ప్రాథమికంగా వారికి కావలసిన నిత్యావసర సరుకులను, దుస్తులను అందించి తన మానవీయతను చాటుకున్నారు. వైద్య పరంగా సామాజికపరంగా పేద ప్రజలకు అండగా నిలిచి అనేక రకాల సేవలు అందిస్తూ, విద్యాపరంగా రామకృష్ణ విద్యాలయం కమిటీ సభ్యుడిగా తన సేవలను అందిస్తున్నారు.

**పలువురి ప్రముఖుల అభినందనలు**

ఎదిగి ఒదుగుతూ, ఒదిగి ఎదుగుతున్న డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నిక పట్ల పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రవీంద్ర రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ కే ప్రసాద్ రావు, ఖమ్మం ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ ఎలమంచిలి రవీంద్రనాథ్, డాక్టర్ గురునాథం, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, ఐఎంఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ జగదీష్, కమిటీ సభ్యులు డాక్టర్ రెహానా బేగం ఖమ్మం కు చెందిన పలువురు ప్రముఖ వైద్యులు శ్రీనివాసరావును అభినందించారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వై ప్రభాకర్ రెడ్డి, ఎక్స్ లయన్ జిల్లా గవర్నర్ డాక్టర్ రాఘవరెడ్డి, రీజినల్ జోనల్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు, ఖమ్మం లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్ తదితరులు డాక్టర్ బొల్లికొండను అభినందించారు.

# ఏజెన్సీ ప్రాంతంలో మొదలైన మిరప పంట సాగు



**చర్ల అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పరిధిలో మిర్చి తోట పనులు షురూ మిరప పంటలు వేసేందుకు అక్టోబర్ నెల ఆఖరి రోజుల నుండి నవంబర్ వరకు మిరప పంట సాగుకు అదునుగా ఉంటుంది చర్ల మండలం మొత్తం సుమారు 30 వేల ఎకరాల పైచిలుకు మిరప పంట రైతులు సాగు చేస్తూ ఉంటారు కాస్త వర్షాలు తగ్గుముఖం పట్టగానే మిరప తోటలకు పనులను మొదలు పెడతారు దుక్కులు బోదేలు మోరెలు రోటవేటర్ మొదలగు సాగు యంత్రాలతో రైతులు సాగు చేస్తూ మిర్చి పండిస్తారు కొందరు రైతులు మెట్ట మరియు మైదాన ప్రాంత భూమిలో మిర్చి సాగు 10 నుండి 15 రోజుల ముందే మొక్క వేత వేస్తారు ఈసారి కాలం కొంతవరకు రైతులకు ఎదురు దెబ్బ కొట్టింది అని చెప్పాలి వాతావరణ శాఖ ఒకపక్క వర్షాలు ఉన్నాయి. అని తెలిపిన తెలంగాణ చర్ల మండలంలో రైతులకు ఎదురు దెబ్బ తగిలింది. అని చెప్పుకోవాలి ఎండ తీవ్రతకి పెట్టిన మొక్క పెట్టినట్టే ముందుగా వేసిన మిరప మొక్కలు చచ్చిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు మళ్లీ పట్టణ ప్రాంతంలో నర్సరీల వద్దకు రైతులు వెళ్లి మొక్కలు కొనుగోలు చేసుకుని మళ్లీ మొక్క వేత వేసుకోవాల్సిన అవసరం వచ్చింది వాతావరణం అనుకూలించకపోవడంతో డబల్ పని అవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు రైతు తన మిరప సాగుతో లాభాలు వస్తాయనే ఆశతో మిరప సాగు చేస్తారు కానీ ఇక్కడ వాతావరణ అనుకూలించకపోవడం రైతుకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది సుమారు నర్సరీ నుండి ఒక మిరప మొక్క ఖరీదు రెండు రూపాయల నుండి మూడు రూపాయల వరకు ఉంటుంది రకాన్ని బట్టి ఇంకా ఎక్కువ రేటు కూడా పెడతారు రైతు తన కుటుంబం మొత్తం సంవత్సర కాలం అంతా కష్టపడి పనిచేస్తే. వాతావరణం లో మార్పుల వల్ల నల్లిపూరుగు తెల్ల పురుగు దోమ తెగులు ఆకు చుట్టు పీలక. నల్ల మచ్చ వివిధ రకాల వ్యాధులు మిరప సాగు కి సోకుతాయి. అయితే ప్రకృతి వాతావరణం అనుకూలంగా ఉంటేనే రైతులు అనుకున్న దిగుబడి తీయగలుగుతారు లేదంటే తెచ్చిన అప్పులు కట్టలేక. ఒక్కొక్కసారి తినడానికి ఆహారం కూడా దొరికే పరిస్థితి కూడా ఉండదు. అని రైతులు అంటున్నారు. గుంటూరు వరంగల్ ఖమ్మం మార్కెట్ దుకాణాల నుండి చిన్న సన్నకారు రైతులు అప్పులు తెచ్చుకొని మిర్చి సాగు చేస్తామని కానీ. రైతు ఆశని నిరాశ చేస్తున్న ఈ మిరప సాగు కి వాతావరణం తో ముడిపడి ఉండటం తీవ్ర కష్టానికి నష్టాంతో జీవనం సాగిస్తూ ముందుకు వెళ్తూ ఉంటారు. చర్ల మండల రైతులు వారి గోడుని విన్నవించుకుంటున్నారు. చూద్దాం రాబోయే రోజుల్లో కాలం వారికి అనుకూలంగా మారుతుందా? లేదో ఇక్కడ రైతులు మాత్రం కొందరు. డ్రిప్స్ పేపర్ లేటర్ పద్ధతిలో మిరప సాగు చేస్తున్నారు తెలంగాణ ప్రభుత్వం ద్వారా మోటర్లు డ్రిప్స్ పైపులు రైతులకు అందిస్తే రైతులకు కొంత మేర మేలు చేసిన వారు అవుతారని అధికారులను రైతులు కోరుచున్నారు. ఏదేమైనా మిరప సాగు రైతుల కల నెరవేరాలని కోరుకుందాం.



## చర్ల తాలిపేరు ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్





**చర్ల అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టుకు చెందిన రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఇరిగేషన్ ఈఈ ని ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు ను సందర్శించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పర్యాటకులు కూర్చునేందుకు బల్లలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా ఖాళీ ప్రదేశాల్లో ఈజీఎస్ పథకం కింద రైతులు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, అలానే వెదురు మొక్కలు నాటాలని, తద్వారా ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ యేడాది ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, ఎంపీడీవో లను ఆదేశించారు. తాలిపేరు ప్రాజెక్టు వద్ద ఇరిగేషన్ అధికారులు గతేదాది ఏర్పాటు చేసిన సెన్సార్ కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలంలో రిజర్వాయర్ లోకి వచ్చే వరద నీరు ఫ్రీఫ్లోడిశ్చార్జ్ అయ్యేందుకు ముందుగానే సెన్సార్ కంప్యూటర్ తెలపటం జరుగుతుందని ఇరిగేషన్ అధికారులు వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**టేకులపల్లి అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి, గుండాల మండలాల మార్గమధ్యలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఇల్లందు మండలం పోలారం నుండి మద్రిగూడెం మీదుగా టేకులపల్లి వస్తున్న భద్రుతండా గ్రామానికి చెందిన బానోత్ గణేష్ (28), తన నానమ్మతో కలిసి టేకులపల్లి వస్తుండగా కాచినపల్లి స్పోర్ట్స్ స్కూల్ పిల్లలను తీసుకొని 30 మంది పిల్లలతో వెళ్తున్న బొలెరో వాహనం ఢీకొని గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. గణేష్ నాయనమ్మ పరిస్థితి విషమంగా ఉండటంతో 108 లో ఇల్లెందు ఆస్పత్రికి తరలించారు.

## పొంగులేటి శీనన్నకు పుట్టినరోజు వేడుకలు

**కారేపల్లి, నవభూమి, అక్టోబర్ 28:** సింగరేణి మండలం లావుడియా తండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భారీగా పాల్గొని వారి గ్రామంలో నూతనంగా నిర్మించబడ్డ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నామంపై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి వారు భవిష్యత్తులో మరిన్ని పదవి అధిరోహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజల సుభిక్షం కొరకు అనునిత్యం పరితపించే పొంగులేటి శ్రీనన్న ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ గుడి నందు గ్రామస్తులు అందరు కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగోత్ దేవా, లావుడియా వీరన్న, దరావత్ రాములు, లక్ష్మణ్ భూక్యా శంకర్, లావుడియ దూప్సింగ్, దేవా , లాకవత్ నంద,మూడ్ కృష్ణ, బోడ బద్య, లావుడియ భద్య, రఘు,కృష్ణ, కోమలు,గుగులోత్ మోహన్, రాంజీ,భూక్యా బాల, రాందాస్,గుగులత్ నారాయణ, గుగులొత్ హచ్చు, బానోత్ యుగేందర్(గోరో),గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైపులకు మోటార్లు

- మోటార్లు ఉన్న వారికే మిషన్ భగీరథ నీళ్లు
- అధికారులపై మండిపడుతున్న ప్రజలు





**చర్ల అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో యదేచ్ఛగా మిషన్ భగీరథ పైపులకు మోటర్లు బిగించుకొని నీళు దోచుకుంటున్న వైనం ఇది. ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా చర్ల మండలం టౌన్ మొత్తం ఇదే పద్ధతి. పట్టించుకోని పంచాయతీ సిబ్బంది, మిషన్ భగీరథ అధికారులు. ఈ ఘటనపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు గ్రామమంతా మిషన్ భగీరథ నీళ్లు రావట్లేదని ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన నిమ్మకు నీరు ఎత్తినట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. కొందరు ప్రజలు చరవాణి ద్వారా ఫిర్యాదు చేసిన మీరు కూడా పెట్టుకోండి అని అధికారులు అంటున్నారు. కొంతమంది మాత్రం మిషన్ భగీరథ పైపులకు మోటర్లు కొనుక్కొని మిషన్ భగీరథ పైపులకు అమర్చి పక్కన ఉన్న కుటుంబాలకు నీళ్లు రాకుండా యదేచ్ఛగా వారి ఇంటికి అవసరాలకోసం నీళ్లను ఉపయోగించు కుంటున్నారు. మిగతా వారికి పైపులు ఉన్న నీళ్లు రావు. పరిస్థితి అగోమ్య గోచరంగా ఉంది. ఇదేంటి అని ప్రశ్నించడానికి లేదు గొడవలకు దిగే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని స్థానిక గ్రామపంచాయతీ అధికారులను అడగగా చేస్తాం చూద్దాం అని కాలయాపన చేస్తూ కబురు మాటలు చెప్పి మభ్యపెడుతున్నారు. అసలు ఏం జరుగుతుందో తెలవని పరిస్థితిలో ప్రజలు మిషన్ భగీరథ పైపులకు ఇలా అమర్చమని అధికారులే చెప్పారా దీనిపై సర్వత్ర ప్రజల్లో అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి ఇటువంటి ఘటనలు మండలంలో ఇంకెక్కడ జరగకుండా పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లామని ప్రజలు అంటున్నారు అధికారుల తీరు మారకపోతే నవభూమి దినపత్రికలో వరుస కథనాలు వస్తూనే ఉంటాయి.

# అశ్వారావుపేట పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఎన్నిక





**అశ్వారావుపేట టౌన్ అక్టోబర్ 28 నవభూమి:** అశ్వారావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నుకోబడింది. గౌరవ అధ్యక్షులు వెలుగు జాకబ్ బాబు, సాధు రమేష్, ఎన్ సత్యం, డి చార్లెస్, పి జాను, భూక్య రామారావు (జాషువా), వెలుగు డేవిడ్ రాజు, ప్రేమ్ సేవ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. క్రైస్తవులకు సంబంధించినటువంటి సమస్యలు అన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి ప్రభుత్వ అధికారుల ద్వారా క్రైస్తవులకు రావలసిన రాయితీలు బరియల్ గ్రౌండ్ కమ్యూనిటీ హాలు క్రైస్తవులపై జరుగుతున్నటువంటి దాడులను గూర్చి మాట్లాడుతూ ఒక నూతనమైన కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. ప్రెసిడెంట్ రెవ గుబ్బల సుజీవరాజు, వైస్ ప్రెసిడెంట్ కొడమంచిలి వరప్రసాద్, జనరల్ సెక్రెటరీ రెవ. కుంజా కిరణ్ పాల్, జాయింట్ సెక్రెటరీ వాడపల్లి రవిబాబు,
ట్రెజరర్ బాదావత్ చంద్రశేఖర్ (సాల్మన్),
కన్వీనర్ రెవ. మట్టగొయ్యి, ఉదయ్ పాల్,
కమిటీ సభ్యులు జి జాషువా, ఎం అబ్రహం, పాయం యిర్మియ, నార్లపాటి శ్యాంబాబు, తూటి కుంట జీవన్ బాబు, వర్షిప్ టీమ్ మట్ట గొయ్యి, గాబ్రియేల్, వరిగేటి బెంజి మెన్, ప్రేమ్ సేవ తదితరులను ఎన్నుకున్నారు

# పండుగను తలపించేలా పొంగులేటి పుట్టినరోజు వేడుకలు

- రక్తదానం, అన్నదానాలతో అభిమానం చాటిన నాయకులు



**కారేపల్లి,నవభూమి,అక్టోబర్28 :** రాష్ట్ర రెవిన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం పండుగను తలపించేలా అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కారేపల్లిలో జిల్లానాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో పొంగులేటి అభిమానులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. బస్టాండ్ సెంటర్లో భారీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో బాణాసంచా కాలుస్తూ భారీ కేక్ ను కట్ చేశారు. జై పొంగులేటి నినాదాలతో సందడి చేశారు.



**బియ్యం నిత్యావసర వస్తువుల పంపిణి**

పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో దారావత్ హేమలతబాలాజీ నాయకత్వంలో పోలంపల్లిలో 15 మంది నిరుపేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణి చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆట వస్తువులు, బిస్కెట్లు, పెన్నులు, గ్రామంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ రామమూర్తి, గుగులోత్ శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, సొసైటీ ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, బానోత్ దేవ్లానాయక్, పగడాల మంజుల, తోటకూరి శ్రీనివాసరావు, మండెపూడి సత్యనారాయణ, ఆలోత్ ఈశ్వరినందరాజ్, ఇమ్మడి రమాదేవి, అజ్మీర నరేష్, ఎండీ.యాకూబ్ అలీ, బోడా సేట్రాం, జర్పుల దోనీ, అజ్మీర యుగంధర్, బండారి మోహన్‌రావు, వాంకుడోత్ గోపాల్, నాగండ్ల జగన్, ఆదెర్ల రామారావు, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి జన్మదినం సందర్భంగా వీరాభిమాని ఉమ్మినేని కృష్ణ రక్తదానం



**బోనకల్, నవభూమి, అక్టోబర్ 28:** రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో పొంగులేటి ప్రియ శిష్యుడు, వీరాభిమాని బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మినేని క్రృష్ణ పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మినేని కృష్ణ మాట్లాడుతూ..... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం రక్తం దానం చేయడం జరుగుతుంది అందులో భాగంగానే ఈరోజు జరిగిన పుట్టినరోజు వేడుకలో కూడా రక్తం దానం చేయడం జరిగింది అని తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి పేద ప్రజల పక్షపాతి అని నిరంతరం ప్రజల పక్షాన పోరాడే వ్యక్తి అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి, రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకూమారి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి మరొకరికి తీవ్రగాయాలు







**ఖమ్మం రూరల్, నవభూమి, అక్టోబర్ 28:** రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందిన సంఘటన సోమవారం మండలంలోని పొన్నెకల్లు వద్ద చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఆవుల లక్ష్మీనారాయణ, పద్మ (45) దంపతులు ఇద్దరూ తమ ద్విచక్రవాహనంపై డోర్నకల్ మండలం తోడేలగూడెం గ్రామంలోని ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి స్వగ్రామమైన చెన్నారంకు వెళున్నారు. మార్గమధ్యలో రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామం వద్ద వెనుక నుండి లారీ వచ్చి వారు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ పద్మ శరీరంపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహం గుర్తుపట్టలేని స్థితిలో చిద్రమైంది. లక్ష్మీనారాయణకు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు లక్ష్మీనారాయణను ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పద్మ మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పీహెచ్సీని తనిఖీ చేసిన జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి

**టేకులపల్లి అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఇక్కడ అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. సరిపడా వ్యాక్సిన్ నిల్వలు ఉన్నాయా లేవా అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించి వివిఎం తనిఖీ చేశారు. మండలంలో నమోదవుతున్న జ్వర పీడితుల వివరాలు అడిగి తెలుసుకొని ఇబ్బంది ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని, గర్భిణీల నమోదు చాలా తక్కువగా ఉందని, దీనిని మెరుగుపరచుకోవాలని, అలాగే క్షేత్రస్థాయిలోని సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని సిబ్బంది కొరతను డిఐఓ దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించవలసిందిగా వైద్యాధికారి డాక్టర్ దినేష్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ విజయ, శ్రీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ ఆరోగ్య విస్తరణాధికారి దేవా,



సూపర్వైజర్లు గుజ్జ విజయ, కౌసల్య సింగ్, ధర్మపురి రవికుమార్, నాగలక్ష్మి కిరణ్, కుమారి హారిక, ల్యాబ్ టెక్నీషియన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండల వ్యవసాయ కార్యాలయానికి తాళం

- నష్టపరిహారం పొందిన రైతుల వివరాలు తెలపాలి
- రైతు సంఘం నాయకుడు పారుపల్లి డిమాండ్



**బోనకల్, నవభూమి, అక్టోబర్ 28:** నష్టపరిహారం పొందిన, సమగ్ర పంట నష్ట సర్వేలో నమోదు చేసిన రైతుల వివరాలను వెల్లడించాలని రైతు సంఘం పలుమార్లు ప్రభుత్వాన్ని, వ్యవసాయ అధికారులను డిమాండ్ చేసిందన్నారు. అయినప్పటికీ మండల వ్యవసాయ అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదని, మండల వ్యవసాయ అధికారి ఫోన్ నెంబర్ స్విచ్ ఆఫ్ వస్తుందని రైతు సంఘం నాయకులు పారు పల్లి నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ నష్టపరిహారం పొందిన రైతుల వివరాలు తెలపకపోవడంతో నిరసనగా బోనకల్ మండల వ్యవసాయ




కార్యాలయానికి తాళం వేస్తున్నామన్నారు. ఇప్పటికైనా మండల వ్యవసాయ అధికారులు స్పందించి నష్టపరిహారం పొందిన, సమగ్ర పంట నష్ట సర్వేలో నమోదు చేసిన రైతుల వివరాలను తెలపాలని రైతు సంఘం గా డిమాండ్ చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బోడు పరిసర ప్రాంత ప్రజలకు బస్సు సౌకర్యం

**టేకులపల్లి అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలోని మారుమూల గ్రామాలకు కొత్తగూడెం ఆర్టీసీ డిపో బస్సు సౌకర్యం ఏర్పాటు చేసింది. మండలంలోని బోడు గ్రామం మీదుగా ఇల్లందు మండలం రామకిష్టాపురం వరకు బస్సు సౌకర్యాన్ని కొత్తగూడెం డిపో మేనేజర్ మలగం దేవేందర్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఉదయం కొత్తగూడెంలో 7.15 గంటలకు బయలుదేరి, బోడు మీదుగా రామకిష్టాపురంకు ఉదయం 8.30 గంటలకు చేరుకుంటుంది. అక్కడి నుంచి నేరుగా కొత్తగూడెం చేరుకుంటుందని మేనేజర్ తెలిపారు. సాయంత్రం 4.10 గంటలకు బయలుదేరి 5.25 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. ప్రయాణికుల రద్దీ పరిస్థితిని బట్టి మరిన్ని ట్రిప్పులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని మేనేజర్ తెలిపారు. గతంలో బోడు గ్రామానికి బస్సులు తిరిగేవని, తమ టార్గెట్ రాక పోవడంతో నిలిపివేశామన్నారు. ఆర్టీసీని ఆదరిస్తే ప్రయాణీకులకు సౌకర్యంగా బస్సులు నడిపిస్తామన్నారు. బోడు ప్రాంతానికి ఆర్టీసీ బస్సు ప్రారంభించడం పట్ల ఆ



ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో సిబ్బంది పోరండ్ల రామనరసయ్య, బోడు గ్రామస్తులు సతీష్, శ్రీను, సురేష్, నరసింహారావు, సాంబయ్య, సుధీర్, శేఖర్, శివ, నారాయణ, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, సంపత్, కొండారెడ్డి, రామచంద్రం, శ్రీను, వెంకటరాములు, ఎట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతును కాపాడేందుకు ఫసల్ బీమా అమలు చేయండి: బీజేపీ

- పత్తి పంటకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా

**జూలూరుపాడు,అక్టోబర్ 28 (నవభూమి ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం రైతు పండించిన పంటలు అతివృష్టి,అనావృష్టి వలన నష్టపోతే పూర్తి నష్ట పరి హారం చెల్లించేందుకు కోసం ఫసల్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టినదని రాష్ట్ర ప్రభుత్వం కనుక ఫసల్ భీమా పథకాన్ని అమలు చేసి వుంటే మొన్నటి అధిక వర్షాలకు పంట నష్ట పోయిన రైతులకు పూర్తి పరిహారం అందివుండేదని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పత్తి పంటను రైతులు అధికంగా సాగు చేస్తారని కేంద్ర ప్రభుత్వం పత్తికి 7500 రూపాయలు మద్దతు ధర ఇస్తుందని అన్నారు.అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి కనీస మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి



రమేష్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్,నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్,నున్న రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్,మండల కార్యదర్శి భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం చిన్నారి ఎదురు చూపులు.



**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 28 :** మండల పరిధిలోని బంజర గ్రామానికి చెందిన గూగులోత్ జస్వంత్(11) చిన్ననాటి నుండి గుండెలో గదులు ఏర్పడనందున అతడికి హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ అవసరమైంది. ఈ బాలుడికి తండ్రి లేడు. తల్లి కూలి పనులకు వెళ్తూ జీవన%శీ% సాగిస్తోంది. బాలుడికి చిన్నతనంలోనే హార్ట్ కి బైపాస్ సర్జరీ జరిగింది.ఇప్పుడు మరల జస్వంత్ కు హార్ట్ ట్రాన్స్లేషన్ ఆపరేషన్ చేయాలని దీనికి సుమారు 60 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారని తల్లి తెలిపింది.ఆపరేషన్ చేయించే ఆర్థిక స్థోమత తనకు లేదని దాతలు దయచేసి మా బాబుకి ఆర్థిక సాయం చేయలని తల్లి కోరింది.తల్లి ఫోన్ పే నంబర్ 7386310224.

## ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ కార్య క్రమం



**జులురుపాడు,అక్టోబర్ 28 (నవభూమి ప్రతినిధి)** మండల కేంద్రంలో సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల నిర్వహణ పై మండల స్థాయి సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.అంతకు పూర్వమే 24 గ్రామ పంచాయితీలలో సామాజిక తనిఖీలు పూర్తి చేశారు.మండల స్థాయిలో 3.4 కోట్ల రూపాయల కు సంబంధించిన పనులు వివిధ గ్రామాలలో చేపట్టిన వాటిపై సామాజిక తనిఖీ చేసిన నివేదికలను పంచాయతీల వారి గా జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో చదివివినిపించారు.వాటిలో అనేక అవకతవకలకు ఎత్తి చూపారు.వాటి పై కొన్ని విషయాలకు సంబంధించి అధికారులు వివరణ కోరారు.సంతృప్తి చెందని విషయాల కు సంబంధించి షో కాజ్ నోటీసుల జారీ చేస్తారని మిగతా విషయాలు పై కలెక్టర్ కు నివేదిస్తామని ఆ వివరాలు వెల్లడిస్తామని జిల్లా విజిలెన్స్ అధికారి రమణ వెల్లడించారు. ఈ కార్య క్రమంలో అడిషనల్ పి డి,రవి, అంబుడ్స్ మాన్ ప్రకాష్, డీ ఆర్ డి ఏ అధికారి అనూష, ఎం పి డి ఓ తాళ్లూరి రవి, ఈ జీ యస్ ఏ పీ ఓ రవికుమార్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు,సాంకేతిక సహాయకులు,గ్రామ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సామాజిక తనిఖీ లో ప్రజలు, ఈ జీ యస్ హక్కుదారులకు లేక పోవడం కొస మెరుపు.

## సూర్య దిన పత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**జూలూరుపాడు,అక్టోబర్ 28 (నవభూమి ప్రతినిధి)** మండల కేంద్రం లో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య దినపత్రిక భద్రాద్రి జిల్లా యాజమాన్యానికి మండల రిపోర్టర్ షేక్ సిద్ధిఖ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు
- 19వ డివిజన్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల







**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 28:** సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ ఏకలవ్య నగర్, బోనకల్ రోడ్ నెంబర్-7 నందు టి.యు.ఎఫ్. ఐ.డి సి. నిధులు ఒక కోటి 55 లక్షలతో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, లెవెలింగ్ సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ గణేష్, 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ, కార్పొరేటర్ కమర్తపు మురళీ, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూల ఆదివాసులకు ఎస్టీ కులం సర్టిఫికెట్లు తక్షణమే మంజూరు చేయాలి

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ధర్నా




**చర్ల అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో మూల ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, మూల ఆదివాసిలంతా ఐక్యంగా ఉద్యమించాలని, మూల ఆదివాసి గిరిజన సంఘం, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ చర్ల మండలం కేంద్రంలోని బస్టాండు సెంటర్లో వలస ఆధివాసి సమస్యలు పరిష్కరించాలని మూల ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ఈ ధర్నాకి సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకత్వం మద్దతునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా మూల ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు రేగ ఆంధ్రయ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు కొండ చరణ్ లు మాట్లాడుతూ మూల ఆదివాసులను గిరిజనులు కాదు అంటూ ప్రభుత్వాలు కులం సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిలిపివేయడం దుర్మార్గమని అన్నారు. కులం సర్టిఫికెట్లు నిలిపివేయడం వల్ల విద్యార్థుల చదువులు నాశనం అవుతున్నాయని వాపోయారు. కోడి భూములకు పట్టాలి ఇవ్వకుండా మూల ఆదివాసులను ప్రభుత్వాలు అరిగోస పెడుతున్నాయని అన్నారు. బ్రతుకుతెరువు కోసం వచ్చిన ఆదివాసులపై ప్రభుత్వాలు కక్షకట్టటం పిచ్చుకపై బ్రహ్మాస్త్రం మేనని అన్నారు. తక్షణమే ప్రభుత్వాలు మూలాదివాసులైన వీరు పడుతున్న బాధలను ఇబ్బందులను అర్థం చేసుకొని తక్షణమే వలస ఆదివాసీలకు క్యాస్ట్ సర్టిఫికెట్ ఇవ్వాలని వలస ఆదివాసి గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించాలని వలస ఆదివాసి పోడు భూములకు అక్కుపత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో ముడియం రామయ్య, ఎలకమ్ రామయ్య, కురసం గణపతి, వెంకటేష్, బండారి యాకోబ్, మడకం బాబురావు, బాయమ్మ, జములు జోగయ్య, లక్ష్మయ్య, బుద్రయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**పాల్వంచ అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయం లో సోమవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ జన్మదిన వేడుకల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, జాలే జానకి రెడ్డి, మహిపతి రామలింగం, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, బద్ది కిషోర్, బట్టు మురళి నాయక్, జమ్ముల సీతారాం రెడ్డి, కాల్వ భాస్కర్, భువన సుందర్ రెడ్డి, చింతా నాగరాజు, సాదం రామకృష్ణ ,మిరియాల కమలాకర్, జాలే కరుణాకర్ రెడ్డి, పెంకి శ్రీను, బాలినేని నాగేశ్వరరావు, దేవి లాల్, ఆవుల మధు, బానోత్ రాము నాయక్, కట్టా సోమయ్య, చారి, స్వాతి రెడ్డి, బాలు నాయక్, ఇమ్మానుయేల్, లాలు నాయక్, అబ్దుల్లా, హెచ్చు మధు, సాంబయ్య, పోటు ప్రవీణ్, భార్గవ్, సదాశివ, నరేష్, రఫీ,సన్నీ, వేమా రాంబాబు, నూతక్కి పద్మ పాల్గొన్నారు.



## ఎర్రుపాలెంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 28 : తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర రెడ్డి,పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, జిల్లా నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహా రావు, మాజీ యంపిపి దేవరకొండ శిరీష,శీలం శ్రీనివాసరెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, అనుమోలు కృష్ణారావు, మీడియా చైర్మెన్ మల్లెల లక్ష్మణరావు,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్,దేవరకొండ రాజీవ్ గాంధీ,వెంకట రామిరెడ్డి,అంకసాల,శ్రీనివాసరావు,నన్నపనేని రామారావు,బాబురావు, దేవరకొండ ఏసు,ఎస్ కే జాన్ బాషా,యన్నం పిచ్చిరెడ్డి,మాజీ సర్పంచులు జంగా పుల్లారెడ్డి,మొగిలి అప్పారావు,వేమిరెడ్డి త్రివేణి,శీలం ఉమా మహేశ్వరి,త్రివేణి,భూక్యా శీను,వేమిరెడ్డి వెంకటరెడ్డి, పెద్ద మళ్ళ మోహన్ రావు,షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదినారాయణ



దమ్ముపేట అక్టోబర్ 28 నవభూమి: హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సోమవారం ఘనంగా నిర్వహించారు వేడుకలలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన తరగతులు

■ నేడు పత్తి నాణ్యత ప్రమాణాలపై శిక్షణ

■ కామేపల్లి ఏవో బి.తారా దేవి

కామేపల్లి, నవభూమి, అక్టోబర్ 28 : ప్రతీ మంగళవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు కామేపల్లి రైతు వేదిక లో వీడియో కాన్ఫరెన్స్ రైతనేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు శాస్త్రవేత్తలతో తరగతులు నిర్వహించడం జరుగుతుందని కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి. తారా దేవి సోమవారం తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ప్రోగ్రాం ద్వారా రైతులకు యాసంగి మొక్కజొన్న పంట యాజమాన్య పద్ధతులు,వరి పంటను కోసిన తర్వాత పత్తి తీసిన తర్వాత పాటించవలసిన నాణ్యత ప్రమాణాల గురించి శాస్త్రవేత్తలతో లైవ్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలం లోని రైతులు ఈ తరగతులకు హాజరు కావాలని కోరారు.

# తెలంగాణ ఆయిల్ పామ్ హబ్‌గా మారుస్తాం

■ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల



కొత్తగూడెం / దమ్ముపేట అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి. మలేషియా లో ఆయిల్ పామ్ సాగు సాంకేతిక పద్ధతులు ప్రాసెసింగ్ ప్లాంట్స్,రిఫైనరీ ప్లాంట్స్ పరిశీలించామని,మలేషియా పర్యటన పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వివరాలు వెల్లడించారు. సోమవారం తన స్వగ్రామం దమ్ముపేట మండలం గండుగులపల్లిలో ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడారు. మలేషియా ఆయిల్ పామ్ మరియు వ్యవసాయ శాఖ మంత్రులను కలిశామని, తెలంగాణ మలేషియా మధ్య వ్యాపార వాణిజ్య అవకాశాల పై చర్చించినట్లు వెల్లడించారు. తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు కు 31 జిల్లాల్లో అనుమతులు ఉన్నాయని, ఆయిల్ ఫెడ్ తో పాటు 14 ప్రైవేట్ కంపెనీలకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ బాధ్యతలు అప్పగించామన్నారు. తక్కువ ఎత్తు కురచ ఆకు ఎక్కువ దిగుబడులు ఇచ్చే ఆయిల్ పామ్ మొక్కల రకాల కోసం మలేషియా లో వెతికామన్నారు. ఆయిల్ పామ్ లో అంతర పంటలు గా కోకో వక్క జాజికాయ మిరియం సాగు చేయొచ్చని ఆయిల్ పామ్ లో అంతర పంటలకు కూడా సబ్సిడీ ఇస్తామని తుమ్మల హామీ ఇచ్చారు. మన దేశం ఏటా లక్ష కోట్లు పైగా విలువైన వంట నూనెలు దిగుమతి.చేసుకుంటున్నాం. దేశ వ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తే దిగుమతులు అవసరం ఉండన్నారు.మలేషియా లో ఆయిల్ పామ్ సాగు లో తెలుసుకున్న అంశాలు ఇక్కడ రైతాంగం కు వివరిస్తామని, పామాయిల్ చెట్టు ఎక్కువ ఎత్తుకు వెళ్లకుండా తక్కువ ఎత్తులో గెలలు కాసే విధంగా విత్తనాన్ని తయారు చెయ్యాలని కోరామని, అంతేకాకుండా అక్కడ పామాయిల్ గెలలు కోసే పనిముట్లను పరిశీలించామన్నారు. పామాయిల్ గెలలు కోయడానికి ఇక్కడ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గెలలు కోసే సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని, . మలేషియా ప్రతినిధులు తెలంగాణ రాష్ట్రంలో సీడ్ గార్డెన్లు, ఆయిల్ రిఫైనరీ నెలకొల్పాలని కోరామన్నారు. ఫైబర్ హార్వెస్టింగ్ మిషన్లు పరిశీలించామని, త్వరలో ఫైబర్ హార్వెస్టింగ్ కటింగ్ మిషన్లను ఇక్కడికి తీసుకు రాబోతున్నామని అన్నారు.

### ఎల్లప్పుడూ ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచించే

# గొప్ప నాయకుడు పొంగులేటి శ్రీనన్న

■ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, తోటకూరి శివయ్య



కామేపల్లి, నవభూమి,అక్టోబర్ 28 : తాను అధికారంలో ఉన్నా లేకున్నా ఎవరికి ఏ కష్టం వచ్చినా అన్నా శ్రీనన్నా అంటే నేనున్నానంటూ ముందుకు వచ్చి కార్యకర్తలు,ప్రజల శ్రేయస్సు గురించి ఆలోచించే మహా వ్యక్తి పొంగులేటి శ్రీనన్న అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మ దినం ను పురస్కరించుకొని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కామేపల్లి మండలంలో జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కామేపల్లి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, పంపిణీ చేశారు. తాళ్లగూడెంలోని మార్త వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదనంతరం భారీ కేక్ కట్ చేసి, ఆనందోత్సాహాల మధ్య కార్యకర్తలకు, అభిమానులకు నాయకులకు స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్, జిల్లా తెలుగుదేశం నాయకులు తోటకూరి శివయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన భారీ అవినీతి వల్ల, ఇష్టా రాజ్యపు కుటుంబ పరిపాలన, నియంతృత్వ పోకడల వలన గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అభివృద్ధి కంటే మూడు లక్షల మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ నేడు ఎంతో వెనకబడిపోయిందని,నిరుద్యోగుల శాతం పేదరిక శాతం పెరిగిపోయింది, గత పది ఏళ్ల నుండి పేదలకు రేషన్ కార్డులు ఇండ్లు జీవనోపాధి లేక వలస పోతున్నారని అన్నారు.ఇటువంటి సమయంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి పొంగులేటి శ్రీనన్న అని, భారతదేశంలో ఏ వ్యక్తి చేయని విధంగా చాలెంజ్ చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలలో కూడా తన ప్రభావంతో గెలిపించి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, ప్రభుత్వం ఎంత ఆర్థిక భారం ఉన్నా, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు చేసే అవకాశం ఉందని తెలంగాణకు ఒక దిక్సూచిగా పేద ప్రజల ఆశాజ్యోతిగా, పొంగులేటి శ్రీనన్న చిరస్థాయిగా పేద ప్రజల ఆశాజ్యోతి గా నిలిచిపోతారని హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.కె పతే మహమ్మద్, డాక్టర్ నెల్లూరి చందన, పాస్టర్ గుంటి శాంసన్, మండల నాయకులు దొడ్డిగర్ల సుందరం, భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య, ఎస్.కె రబ్బానీ పాషా,మేకల మహేష్ బాబు, పల్లె వెంకట్రాములు,అంబడి పూడి సత్యనారాయణ, భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, భూక్య సుమన్,బండి లక్ష్మీనర్స్,బండి ఎల్లయ్య, దొడ్డ వెంకన్న, చింతల వెంకయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, ఇట్టా శీను, కోల వెంకటేశ్వర్లు, మల్లెంపాటి అప్పారావు, బొడ్డు లక్ష్మీనారాయణ, గుగులోత్ రవి, భూక్య సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణారావు దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి



కూకట్‌పల్లి, అక్టోబర్ 28, (నవభూమి ప్రతినిధి) : కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నీకు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికల్లో గెలవాలని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటనలో ఎమ్మెల్యే కృష్ణారావు పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లోకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభివృద్ధి పేరుతో వస్తే రాజీనామా చేయాలని సవాల్ విసురుతున్నావు కదా.. గతంలో నీకు టిడిపి వాళ్ళు ఓట్లు వేసి గెలిపిస్తే, నువ్వు కూడా అభివృద్ధి పేరుతోనే కదా టిఆర్ఎస్ పార్టీలోకి పోయావు.. అప్పుడు రాజీనామా చేసావా కృష్ణారావు అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో 95 శాతం అభివృద్ధి జరిగిందని, ఎన్నికల్లో ప్రజలు నిన్ను నమ్మి గెలిపించారు అంటున్నావు.. అదే మాట ఇప్పుడు చెప్పి రాజీనామా చేసి ఇప్పుడు ఎన్నికల్లోకి రావాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సుద్దపూస మాటలు మానుకో.. చెరువుల అభివృద్ధి పేరుతో చెరువు స్థలాలను మాయం చేసి, అక్రమంగా సంపాదించింది నిజం కాదా అని ప్రశ్నించారు. అసలు నువ్వు నమ్ముకున్న పార్టీకి మోసం చేసి టిఆర్ఎస్ లో చేరలేదా? ఇది ప్రజలకు తెలియదా? అని అన్నారు. అభివృద్ధికి విఘాతం కలిగిస్తూ కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేస్తే భవిష్యత్తులో రాజకీయ పుట్టగతులే ఉండవని కృష్ణారావు పై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని..బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టించి ఉద్యమకారులను అణిచివేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బిజెపి, కాంగ్రెస్ ఒకటేనని మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కేడర్ తో బిజెపికి పని చేయించి ఓట్లు వేసి టిఆర్ఎస్ అభ్యర్థికి మోసం చేసింది నువ్వు కాదా అని అన్నారు.

# పశు గణన కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### 21వ అఖిల భారత పశుగణన వివరాల నమోదు

### గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 28:** జిల్లాలో పశు గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 21వ అఖిల భారత పశు గణన 2024 గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద అత్యంత కీలకమని, పశు గణనను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పశువుల వివరాలను సేకరించి పశు గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణు మనోహర్, డిఆర్వో రాజేశ్వరి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు

# ఘనంగా పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవి పల్లి మండలం ఓల్డ్ డిపో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబాబు, పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా, మండల అధ్యక్షులు అయూబ్ ఖాన్, చుంచుపల్లి మండల అధ్యక్షులు గోరెబాబు, మాజీ సర్పంచులు బండా వెంకటేశ్వర్లు,అనూష, సంధ్య, భూక్య పద్మ, నరసింహారావు, వరుస నరసింహరావు, అజ్జు, సంతు,కృష్ణార్జునరావ్, యువకులు మహిళలు పాల్గొన్నారు

# రజనికాంత్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న బండి రమేష్

**కూకట్‌పల్లి, అక్టోబర్ 28, (నవభూమి ప్రతినిధి) :** మూసాపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూము రజినీకాంత్ జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేయించి శాలువా కప్పి రజనీకాంత్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఓరుగంటి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు







**అశ్వాపురం అక్టోబర్ 28 నవభూమి:** రెవిన్యూ, గృహ, సమాచార శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజుని పురస్కరించుకొని అశ్వాపురం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అద్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో కో- ఆప్ సహకార సంఘం నెల్లిపాక చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి అభిమానుల కేరింతలతో పుట్టినరోజు వేడుకలు జరిగాయి. అనంతరం మండలంలోని సీతారాంపురం గ్రామంలోని మానవీయ వృద్ధాశ్రమం మరియు అశ్వాపురంలోని ఆరిఫా అండ్ రోశ్ని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు పళ్ళు పంచినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బేతం రామకృష్ణ, మాదినేని రాంబాబు, తూము పెద్ద రాఘవులు, బచ్చు వెంకటరమణ, బట్టా సత్యనారాయణ, కాకా రాములు, సభ్కా వీరయ్య, బారాసు సంపత్, చెంచల రాము, అండం గంగరాజు, కంసాని చలమయ్య, సామకుర వెంకన్న, బేతం బాబు, గుర్రం చెన్నయ్య, తాటి రాంబాబు, వేముల విజయ్, కోలా శశికాంత్, షారుక్ పాషా, కుంజా జాను, మోసీన్, రావులపల్లి నరసింహా రావు , వల్లెపొగు బాబు, గుర్రం తిరపతి రావు, కలేటి వీరయ్య, గదల చలపతి రావు, సప్కా పిచ్చయ్య, కందుల లక్ష్మణ్, కలేటి రామకృష్ణ, భూక్యా చంద్రు, పర్సిబోయిన సోమలింగం, కమ్మాల వెంకన్న, కూరపాటి వెంకటేశ్వర్లు, సోడే సత్యం, కావిటి గట్టుమల్లు, చీమల నరేష్ , సోడ్ శేఖర్, ధనరాజు, తడికల అశోక్, తాటి జంపయ్య, నన్నెబోయిన నాగేశ్వర రావు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి

■ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 28:** ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, డా. పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన ఎన్. శ్యామ్ కుమార్ డిగ్రీ ఉత్తీర్ణత సాధించానని, 50 శాతం వైకల్యం ఉందని తనకు ఎక్కడైనా ప్రైవేట్ లో కూర్చుని చేసుకునే ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బోనకల్లు మండలం గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన తమ్మారపు సామ్రాజ్యం కేంద్ర ప్రభుత్వ స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ పొందుతున్నానని, తనకు ప్రభుత్వం నాలుగు ఎకరాల భూమి ఇచ్చిందని దానిని అమ్ముకునేందుకు ఎన్.ఓ.సి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ రికార్డులను వెరిఫై చేసి 7 రోజులలో రిపోర్ట్ చేయాలనీ కలెక్టర్ సూచించారు. చింతకాని మండలం సీతంపేట గ్రామానికి చెందిన వెగ్గళం సాహితీ తాను బీటెక్ పాస్ అయ్యానని, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో రికార్డ్ అసిస్టెంట్ పోస్టును ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ, వానాకాలం యాసంగి రైతు భరోసా నిధులు, సన్న రకంతో పాటు దొడ్డు రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్, మిగిలిన పంటలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బోనస్ వెంటనే ప్రకటించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా రెవెన్యూ అధికారికి రాస్తూ ప్రభుత్వానికి దరఖాస్తు పంపాలని కలెక్టర్ సూచించారు. వైరా మండలానికి చెందిన దివ్యాంగులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎర్రుపాలెం మండలం సఖినవీడు గ్రామానికి చెందిన చిన్నం రత్తయ్య ప్రమాదం కారణంగా తన ఎడమ కాలు తీసివేయడం జరిగిందని, తనకు సదరన్ స్లాట్ బుకింగ్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తు తదుపరి సదరన్ క్యాంపులో స్లాట్ బుక్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

### భారీ కేక్ కటింగ్.. రోగులకు పాలు పండ్లు పంపిణీ





**ఇల్లెందు టౌన్ అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, మాజీ ఎంపీటీసీ మందా రాము, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, మాజీ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, మున్సిపల్ కౌన్సిలర్లు వార రవి, పత్తి స్వప్న, ఆజాం, కాంగ్రెస్ నాయకులు రంజిత్, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని భారీ కేక్ కట్ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మంత్రి శ్రీనివాసరెడ్డి కోట్ల మంది ప్రజల హృదయాలలో అధీనమైన స్థానం సంపాదించారని, పేద ప్రజలకు సేవలు అందించడంలో ముందున్నారని అన్నారు. అనంతర ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు పండ్లు బ్రెడ్ అందజేశారు..

# నాటు సారా, గంజాయి స్వాధీనం







**కొత్తగూడెం అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ గణేష్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ తిరుపతి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం ఆటో, బైక్ మీద సారపాక గోదావరి బ్రిడ్జి వద్ద ఆంధ్ర లోని గుండు వారి గూడెం నుండి సారపాకకు తరలిస్తున్న 38 నాటు సారాయి లీటర్లను ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీం సీఐ శ్రీనివాస్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలలో గుండు వారి గూడెం (ఆంధ్రప్రదేశ్ )చెందిన భూక్య కళ్యాణ్, బూర్గంపాడు మండలం లక్ష్మీపురం కు చెందిన పర్స ప్రసాద్, మెస్స కిరణ్ లను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరి వద్ద నుండి ఒక ఆటో మరియు బైక్ మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరిపై కేసు నమోదు చేసి భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఇల్లందులోని బొజ్జాయిగూడెం సమ్మక్క సారక్క గద్దెల వద్ద కొత్తగూడెం ఇల్లందురోడ్డు లో జరిపిన వాహన తనిఖీలలో ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ నుండి హైదరాబాదుకు ఇల్లందు మీదుగా తరలిస్తున్న ఎండు గంజాయి రెండు కేజీలు మరియు ఒక బైకును, కర్మకాండ వెంకటేష్, కిషోర్ లను పట్టుకున్నారు. వారి వద్ద రెండు సెల్ఫ్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ తనిఖీలలో సీఐ శ్రీనివాస్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కరీం, బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్, వెంకట్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# చిట్టచివరి లబ్దిదారునికి ప్రభుత్వ ఫలాలు అందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జిల్లాకు క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన ఏఐఎస్, సిసిఎస్- 2024 అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్







**ఖమ్మం, కలెక్టరేట్, నవభూమి, అక్టోబర్ 28 :** అర్హత గల చిట్టచివరి లబ్దిదారునికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్-2024 అధికారులకు, తెలంగాణ డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థచే ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ లో భాగంగా జిల్లాలో క్షేత్ర పరిశీలనకు వచ్చిన అధికారులతో కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సమావేశ మయ్యారు. జిల్లాలో విద్య, వైద్య పరంగా తీసుకున్న చర్యలు గురించి కలెక్టర్ అధికారులకు వివరించారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు కు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ వివరించారు. మధ్యాహ్న భోజనం, అధికారుల పర్యవేక్షణ గురించి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాలు, ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్న తీరును వివరించారు. అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు. ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ కు జిల్లాకు వచ్చిన ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం, ఈ నెల 21 నుండి 28 వరకు 8 రోజుల పాటు జిల్లాలో క్షేత్ర పరిశీలన చేసినట్లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలు, సౌకర్యాల గురించి తమ పరిశీలనలో ఎదురైనా అనుభవాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఎంసిహెచ్ఆర్డి ప్రాంతీయ శిక్షణ కేంద్ర మేనేజర్ ఆనంద్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయండి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం విజ్ఞప్తి




**పాల్వంచ అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** టఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు పాల్వంచ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ మంజూర్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టఫ్ యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ మసూద్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల నగదు మరియు రూ.25 వేలు పెన్షన్ ఇస్తామనిహామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో 25 శాతం వాటా కల్పించాలని, ఉద్యమ కళాకారులను సాంస్కృతిక కళాశారథిలో ఉద్యోగాలు కల్పించాలని, తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని, ఉద్యమకారుల కుటుంబాలకు ఉచిత వైద్యం, విద్య, రవాణా సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ కమిటీలలో ఉద్యమకారులకు స్థానం కల్పించాలని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, 10 వేల కోట్లతో బడ్జెట్లో ప్రవేశపెట్టాలని, తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించి, గౌరవించుతూ గుర్తింపు కార్డును ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉద్యమ నాయకుడైన కేసీఆర్ ఉద్యమకారులను పట్టించుకోకపోవడం వల్లనే నేడు అధికారాన్ని కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో టి యు ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇజ్జగాని రవి గౌడ్,స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు కేసరి రవీందర్ స్వేరో, ఉద్యమ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పప్పు సుబ్బారావు, శ్రీపాద సత్యనారాయణ, బొల్లం భాస్కర్, గొడ్ల మోహన్రావు, ఎస్ డి సమి, నాగేశ్వరరావు, కట్ట అయిలయ్య, వేల శ్రీను, గడ్డం సీతారాములు, ఆకుల రాములు, మౌలాలి, మురళీకృష్ణ, అప్పలనాయుడు, బుడగం రవికుమార్, సురేష్ నాయక్, జక్కుల రాజకుమార్, సంపత్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద, దోపిడీదారులకు కొమ్ముకాస్తున్న బిజెపి సర్కార్




**గార్ల నవభూమి, అక్టోబర్ 28:** కేంద్రంలోని బిజెపి సర్కార్ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ, పెత్తందారులు, దోపిడీదారులకు కొమ్ముకాస్తూ దేశాన్ని దివాళ దీస్తుందని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి అన్నారు. గార్ల సీపీఐ పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ మండల నాయకుడు సోమనబోయిన శివ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రజెండాతోనే శ్రామిక రాజ్యం, సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఎర్రజెండా సత్తా చాటగా, రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటంతో నిజాం నవాబును ఎదిరించిన ఘనత దక్కించుకున్నట్లు తెలిపారు. దేశంలో పెట్టుబడుదారులైన అంబానీ, అదానీలకు కొమ్ముకాస్తూ దేశ సంపదను కట్టబెడుతుండగా, చైతన్యంతోనే కేందంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. స్వాతంత్ర ఉద్యమంలో మతోన్మాద శక్తులు ఎలాంటి పోరాటం చేయలేదని, బిజెపి, ఆర్ఎస్ఎస్ పాల్గొన్న దాఖలాలు లేవని, దేశాన్ని కులాలు, మతాలు, ప్రాంతాల పేరిట విభజిస్తూ లబ్ధి పొందుతోందని విమర్శించారు. పార్లమెంటులో మెజారిటీ స్థానాలు లేనప్పటికీ చంద్రబాబు, నితీష్ కుమార్ మద్దతుతో రాజ్యమేలుతుండగా, ఎన్నికల ప్రక్రియ పూర్తికాకముందే 400 స్థానాలు దాటుతున్నట్లు ప్రకటించిన నరేంద్ర మోడీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గార్ల మాజీ వైస్ ఎంపీపీ కట్టే బోయిన శ్రీనువాస్ మండల కార్యదర్శి జంపాల వెంకన్న అర్. రమేష్, కట్టెబోయిన బిక్షమయ్య, ఎల్ .భీముడు కోటేశ్వరి ఎస్. రమేష్, డి. వీరన్న, ఇ.వెంకన్న డి. జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా పసుమర్తి

**అభినందించిన మల్లు నందిని**





**కల్లూరు, నవభూమి, అక్టోబర్ 28:** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడిగా కల్లూరు చెందిన పసుమర్తి చంద్రరావు ఎన్నికయ్యారు. సోమవారం ఖమ్మం గుట్టల బజార్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం నందు గల ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యాలయం నందు జరిగిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభకు నూతన అధ్యక్షునిగా ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో పసుమర్తి చందర్రావు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క ఖమ్మంలోని వారి క్యాంపు కార్యాలయంలో పసుమర్తి చందర్ రావును శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సముద్రాల పురుషోత్తం , ఖమ్మం పట్టణ సీనియర్ పాత్రికేయులు రాయల బసవేశ్వరరావు ఖమ్మం జిల్లాలోని ఆర్యవైశ్యలు పాల్గొన్నారు. చందర్రావు ఎన్నిక పట్ల కల్లూరులో ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి

**మాస్ లైన్ నాయకులు నిమ్మల రాంబాబు**



**పాల్వంచ అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండల పరిధి లోని బంద్రుగొండ, దంతెలబోర ఎస్సీ కాలనీ, దంతెల బోర గ్రామాలలో రైతు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలనే అంశంపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రచార సభలు నిర్వహించారు. పివైఎల్ మండల కార్యదర్శి నీలం భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సభల్లో సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరను ప్రకటించి, ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, దళారులను అరికట్టాలని, రైతాంగ పంటలు పత్తి క్వింటాకు 18,500, మిర్చి క్వింటాకు 30 వేలు వరి క్వింటాకు 3,500, వేరుశనగ, మొక్కజొన్న పంటలకు క్వింటాకు 25వేల రూపాయలు చెల్లించాలన్నారు. తదితర పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, 58 సంవత్సరాలు నిండిన పేద రైతులందరికీ నెలకు పదివేల రూపాయలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రైతులు ఈశ్వరయ్య, రాంబాబు, నరసింహారావు, వెంకటేశ్వర్లు, గోపి, రాజు, నాగేశ్వరరావు, రామారావు, శ్రీను, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీని తక్షణం అమలు చేయండి

- రీ షెడ్యూల్ కాని రుణాలకు మాఫీ వర్తింపజేయాలి
- ఖరీఫ్ సహా రైతు భరోసాను విడుదల చేయాలి
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు
- సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా కలెక్టరుకు వినతి






**ఖమ్మంనగరం, నవభూమి, అక్టోబర్28:** రైతు రుణమాఫీ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాత్సర్యం చేయడమే కాకుండా దాటవేత ధోరణిని అవలంభిస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. రుణమాఫీ విషయంలో గందరగోళం నెలకొందని లక్ష లోపు రుణమున్న రైతులకు కూడా మాఫీ వర్తించలేదని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సిపిఐ ఆధ్వర్యంలో రైతుల రుణమాఫీని తక్షణం పూర్తి చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని కాని ఆ హామీని అమలు చేయడంలో విఫలం చెందుతుందన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారు రుణమాఫీ విషయంలో వాయిదాలు వేస్తూ రావడం రైతులను ఆవేదనకు గురి చేస్తుందన హేమంతరావు తెలిపారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉందని, రేషన్ కార్డు లేని వారికి కుటుంబ సభ్యుల గుర్తింపు ప్రక్రియ పూర్తయి నెలలు గడిచినా రైతుల ఖాతాల్లో రుణమాఫీ జమ కాలేదన్నారు. 2018కు ముందు రుణం తీసుకుని రీ షెడ్యూల్ కాని రుణాలకు కూడా మాఫీ వర్తింపజేయాలని ప్రకృతి వైపరీత్యాలు, వ్యవసాయంలో నష్టాల కారణంగా వ్యవసాయ రుణాలను చెల్లించలేకపోయారని వీటిని కూడా పరిగణలోకి తీసుకోవాలని హేమంతరావు విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా విషయంలో ఎకరాకు రూ.15వేలు ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని కాని వర్షాకాలం పంటకు సంబంధించి భరోసా ఇవ్వకపోవడాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. వానాకాలం యాసంగి పంటలకు కూడా రైతు భరోసాను అమలు చేయాలని ఆయన కోరారు. సన్న వడ్లకు మాత్రమే రూ.500 బోనస్ను వర్తింపజేస్తున్నారని అలా కాకుండా దొడ్డు వడ్లకు సైతం రూ.500 బోనస్ ను వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. పంటల బీమా, రైతు బీమాను పకడ్బందీగా అమలు చేయాలని పంటల బీమా లేని కారణంగా ఇటీవల కురిసిన వర్షాలకు అపార నష్టం వాటిల్లిందని రైతులు కోలుకోలేనివిధంగా దెబ్బతిన్నారని అదే బీమా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని హేమంతరావు తెలిపారు. రుణమాఫీని తక్షణం రైతుల ఖాతాల్లో జమ చేయాలని లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని వ్యవసాయ రంగం రోజు రోజుకు సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని హేమంతరావు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, బిజి క్లైమెంట్, మిడికంటి వెంకటరెడ్డి, మేకల శ్రీనివాసరావు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, రామ్మూర్తి, ఏపూరి రవీంద్రబాబు, యడ్లపల్లి శంకరయ్య, నానబాల రామకృష్ణ, రమేష్, పుచ్చకాయల సుధాకర్, వెంకట నర్సయ్య, కూచిపూడి రవికుమార్ పాల్గొన్నారు

# గంజాయి రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి

- బూర్గంపాడు పోలీస్ స్టేషన్ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు









**కొత్తగూడెం అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. వర్టికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు నిత్యం పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులో సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, సీఐ వినయ్ కుమార్, ఎస్సైలు రాజేష్, నాగబిక్షం, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన



**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 27 :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,విద్యుత్తు శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు మంగళవారం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నా రని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మీడియా ఇంచార్జీ మల్లెల లక్మణ రావు తెలిపారు.మంగళ వారం మధ్యాహ్నం 2 గంటలకు మొలుగుమాడు నుండి నాగవరపాడు వరకు రెండు కోట్ల డెబ్బై ఐదు లక్షల అంచనతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు, మధ్యాహ్నం 3గంటలకు చొప్పకట్లపాలెం నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు 3 కోట్ల 40 లక్షల అంచనతో నిర్మి%శీ%చనున్న రోడ్డు పను లకు,సాయంత్రం 4 గంట లకు మామనూరు నుండి రాజుల దేవరపాడు వరకు 90 లక్షల అంచనతో నిర్మించనున్న రోడ్డు పనులకు,4:30 గంటలకు మామునూరు వయా లక్ష్మీపురం నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు 2 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మి%శీ%చనున్న పనులకు శకకుస్థాపన చేయనున్నా రని మండల నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్, అనుబంధ సెల్ అధ్యక్షులు,గ్రామశాఖ అధ్యక్షులు, మాజీసర్పంచులు,ఎంపీటీసీలు,మహిళా నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్య క్రమంలో పాల్గొని విజయవంతం చేయలని వారు కోరారు.

# సింగరేణిలో అవినీతికి ఆస్కారం లేదు

## అక్రమాలు కనిపిస్తే విజిలెన్స్ దృష్టికి తీసుకురండి
## విజిలెన్స్ వారోత్సవాల సభలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్‌డి ఎం సుభాని




**కొత్తగూడెం అక్టోబరు 28 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థను పూర్తి అవినీతి రహితంగా, అక్రమాలకు తావు లేకుండా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ నీతి నిజాయితీలతో పనిచేయాలని, దృష్టికి వచ్చిన అక్రమాలపై విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలని జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి ఎం సుభాని కోరారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం నాడు జరిగిన విజిలెన్స్ వారోత్సవాల ప్రతిజ్ఞ స్వీకార కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సింగరేణి సంస్థ ఉత్పత్తిలో, సంక్షేమంలో దేశంలోనే ఆదర్శప్రాయంగా ఉంటోందని, అదేవిధంగా నీతి నిజాయితీలో కూడా ఆదర్శవంత కంపెనీగా దీనిని నిలపాలని కోరారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఉద్యోగ నియామక ప్రక్రియలో పారదర్శకత కోసం మొట్టమొదటి సారిగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ లను నిర్వహించారని, కారుణ్య ఉద్యోగ నియామకల్లో అవినీతి నిరోధకానికి కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు కూడా అవినీతి నిర్మూలనలో, అక్రమాలను అరికట్టడంలో తమ వంతు బాధ్యతగా విజిలెన్స్ శాఖకు సమాచారం ఇవ్వాలని, సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్, జనరల్ మేనేజర్లు, శామ్యూల్ సుధాకర్ కవిత నాయుడు, మిస్ బెనడిక్ట్ నికోలస్, కృష్ణయ్య సురేష్ సింగరేణిలోని వివిధ విభాగాల అధికారులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాంపేట్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సాబేర్ అలీని సన్మానించిన మెయర్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28:(నవభూమి ప్రతినిధి)** మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ సాబేర్ అలీ.ఈ సందర్భంగా మేయర్నూతన కమీషనర్నిశాలు వాతోసత్కరించి, అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు

## పొంగులేటి జన్మదినం సందర్భంగా

# అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

■ **భారీ ర్యాలీతో ప్రగతి మైదానం చేరుకున్న క్రీడాకారులు**

**కొత్తగూడెం అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొనికొత్తగూడెంలో నిర్వహిస్తున్న రాష్ట్ర కబడ్డీ పోటీలను సోమవారం అటహాసంగా ప్రారంభించారు. ఓల్డ్ డిపో వద్ద పొంగులేటి జన్మదిన సందర్భంగా కబడ్డీ క్రీడల జిల్లా కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర రావు, నాగ సీతారాములు, కోనేరు చిన్ని, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, తదితర కాంగ్రెస్ నాయకులు భారీ కేకును కట్ చేశారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మోటార్ సైకిళ్లు, ఎడ్ల బండ్లు, కొమ్ము నృత్యాలతో క్రీడాకారులు, పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. జై పిఎస్ఆర్ జై కాంగ్రెస్, జై పొంగులేటి, జైజై పొంగులేటి నినాదాలతో కొత్తగూడెం పుర వీధులు మార్మోగాయి. ఈ ర్యాలీలో గిరిజన సాంప్రదాయ కొమ్ము నృత్యం, బాణా సంచా పేలుళ్లతో కొత్తగూడెం ఓల్డ్ బస్ డిపో నుంచి ప్రకాశం స్టేడియం వరకు ర్యాలీ గా వచ్చి, క్రీడాకారులతో స్టేడియంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం దయాకర్ రెడ్డి క్రీడల పతాకావిష్కరణ చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కబడ్డీ క్రీడాకారుల



నుంచి ప్రముఖులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్, మంత్రి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి దయాకర్ రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, వూకంటి గోపాల్ రావు, జెవిఎస్ చౌదరి, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, విజయ బాయ్, యర్రంశెట్టి ముత్తయ్య, ఐఎన్టియూసి రజాక్, పీతాంబరం, మహిపతి రామలింగం, పెదబాబు, మరియు తదితరులు పాల్గొన్నారు.










# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మ దిన వేడుకలు





**జూలురుపాడు, అక్టోబర్ 28 (నవభూమి ప్రతినిధి)** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మ దిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిధి గా విచ్చేశారు.పొంగులేటి అభిమానులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మద్య ఆనందోహత్సాల తో కేక్ కోసి మంత్రి వర్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాభిమానం మెండుగా కలిగిన జన నేత పొంగులేటి అని శ్లాఘించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉమ్మడి జిల్లాలో అనన్య కృషి చేశారని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులు ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వానని శపథం చేసి మాట నెగ్గించుకున్న రాజకీయ ధీశాలి అని పొగిడారు.భవిష్యత్ లో రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించే క్రమంలో ఆయన ఆయురారోగ్యాల తో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగిలాల్,దుద్దుకూరు మధు, ఓ బి సి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహా రావు,వేల్పుల నరసింహా రావు,పోతురాజు నాగరాజు,దరావత్ రాంబాబు,నర్వినేని పుల్లారావు,లాలు నాయక్, శాంతి లాల్,సపావట్ నరేష్,మల్లెల నాగేశ్వరరావు,చౌడం నరసింహా రావు,రామిశెట్టి నాగేశ్వర రావు,లచ్చు,పూర్ణకంటి నాగేశ్వర రావు,మహిళా నాయకురాళ్లు గుగులోత్ ప్రియాంక, ఆనగంటి లక్ష్మి,రోజా,తది తరులు పాల్గొన్నారు.

# జననేత పొంగులేటి శీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు



**బూర్గంపాడు అక్టోబర్ 28 నవభూమి:** బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామ చౌరస్తాలో జననేత పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శీనన్న మాటే శాసనం, ప్రభుత్వాలు కుల్చాలన్న, కొత్త ప్రభుత్వాలు నిర్మించాలన్న అది ఆయనకే సాధ్యం. నేడు ఆయన జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు శీనన్న అభిమానులు పలు గ్రామాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, మరికొందరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు ఫలాలు అందించి రోగులను పరామర్శించారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు శ్రీనన్న చిత్రపటానికి పాలాభిషేకం మరియు కేక్ కట్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బట్టా విజయ్ గాంధీ, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, గ్రామ అధ్యక్షుడు వీరారెడ్డి, సోము ఆదిరెడ్డి, తదితర గ్రామస్తులు పాల్గొని జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# స్కిల్ యూనివర్శిటీలో ప్రవేశాలకు గడువు తేదీ పొడిగించాలి

## మైనార్టీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా

## నేటితో ముగియనున్న గడువు

## పని చెయ్యని హెల్ప్ లైన్ నెంబర్



**పాల్వంచ అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యం పెంచి, మెరుగైన అవకాశాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లో అందిస్తున్న పలు కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవటానికి గడువు తేదీని నెల రోజుల పాటు పొడిగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ లైఫ్ సైన్సెస్, స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్, ఇ-కామర్స్ వంటి విభాగాల్లో పలు కోర్సులను అందిస్తున్నందున ఈ కోర్సుల్లో ప్రవేశాలకు యువతకు అవగాహన లేని కారణంగా అధికారులు కూడా ప్రచారం నిర్వహించనందున, యూనివర్సిటీ వారు ఇచ్చిన హెల్ప్ లైన్ నంబరు కూడా పని చేయని కారణంగా అనేక మంది అర్హులైన విద్యార్థులు ప్రవేశాలు పొందలేక నష్ట పోయే అవకాశం ఉన్నదని, ప్రభుత్వం వెంటనే స్పందించి గడువు తేదీని ఒక నెల రోజుల పాటు పొడిగించి, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా అందిస్తున్న పలు కోర్సుల పట్ల అధికారుల అవగాహన కల్పించాలని కోరారు.

# ఐటిఐ విద్యార్థులు శిక్షణ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## ■ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**మణుగూరు అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:**
ఐటిఐ విద్యార్థులు శిక్షణ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. సోమవారం మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ని సందర్శించిన ఆయన ఐటీఐ లో శిక్షణకు సంబంధించిన కోర్సుల వివరాలు, ప్రాక్టికల్స్ కు సంబంధించిన మెటీరియల్స్ గురించి తెలుసుకున్నారు. వివిధ ట్రేడ్లకు సంబంధించిన వివరాలను గురించి ఆయన ట్రేడ్ ఇన్స్ట్రక్టర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. అన్ని ప్రాక్టికల్స్ ల్యాబ్లను పర్యవేక్షించారు. ల్యాబ్ లలో యంత్రాల పనితీరు గురించి, విద్యార్థులకు ఇస్తున్న శిక్షణ గురించి తెలుసుకున్నారు. ఇటీవల విద్యార్థులకు అందజేసిన బుక్స్ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచిగా చదువుకొని ఒక మంచి టెక్నీషియన్ గా ఎదగాలన్నారు. ఐటీఐ ల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామన్నారు. అనంతరం ఐటి ప్రాంగణంలో ఉన్న గ్రంథాలయాన్ని, ఏటీసీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఏటీసీ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్, ట్రైనింగ్ ఆఫీసర్ జి రవి, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏటీవోలు ఎం శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, ఏ నరసయ్య, వేణుగోపాల్, సూపర్డెంట్ టి ఎన్ జ్యోతిరాణి సిబ్బంది పాల్గొన్నారు.









# ఏటిసి కోర్సుల అడ్మిషన్లకు రేపే తుది గడువు

## ■ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

## ■ 172 సీట్లకు గాను సోమవారం నాటికి 25 సీట్లు ఖాళీ అదనపు కలెక్టర్



**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి,అక్టోబర్28:** ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు రేపే (అక్టోబర్ 30) తుది గడువు అని, ప్రవేశానికి ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. సోమవారం నాటికి 172 సీట్లలో 147 సీట్లు భర్తీ కాగా, 25 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు, ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్స్డ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం %జూం://ఔఔ.వశ్రీఖఅశ్రుఋఋ.ఔశీజ.అఅ% ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బూర్గంపాడు మండల వ్యాప్తంగా ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**బూర్గంపాడు అక్టోబర్ 28 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటిగా సారపాక లో గల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మొరంపల్లి బంజరలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బూర్గంపాడు మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ ప్రజానాయకుడు పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం శ్రామికుడు అలుపెరగని దురంధరుడు నిత్య శ్రమజీ మన పొంగినేని శ్రీనివాస్ రెడ్డి అని కొనియాడారు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తర్వాత ఆరోగ్యంతో బాధపడు బంజర సంతలో నివాసం ఉంటున్న మోతుకూరి ఆగయ్యని



వ రా మ ర్శిం చా రు ఆయనకు ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. మన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి దృష్టికి మీ సమస్య తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహిమూద్ ఖాన్, పీసీసీ సభ్యులు తాళ్లూరు చక్రవర్తి, జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ, మండల ఉపాధ్యక్షుడు కనితి కృష్ణ, మండల నాయకులు కాటం వెంకటరామిరెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసు,బిజ్జ వెంకటేశ్వర్ రెడ్డి, సిలమకూరి



భాస్కర రావు, కైపు లక్ష్మి నారాయణ గ్రామ అధ్యక్షులు, వీరారెడ్డి, ఆవుల ఆదినారాయణ రెడ్డి, నెల్లల నాగేంద్ర బాబు, ధనసరి శ్రీను, పొడియం వేణు, పొడియం సత్యం, గుజ్జు గోపాలకృష్ణ, ఆవుల వెంకటేశ్వర రెడ్డి, సతీష్, లాలయ్య, మల్లి కృష్ణ, అనిల్, కీసర శ్రీను, అంగూతు రఘు,ప్రభాకర్,యాకూబ్ పాషా,రంగారావు,డి సతీష్, గుదే కృష్ణ,చిట్టిబాబు,శశి రెడ్డి, మల్లేష్ రెడ్డి, మండల యూత్ నాయకులు అన్వర్ %డ% సుశాంత్ రెడ్డి,సోషల్ మీడియా గార్లపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# పాల్వంచలో ఘనంగా గ్యార్మీ వేడుకలు

## పాల్గొన్న ఇల్లందు నాగుల్ మీరా దర్గా మాలిక్

**పాల్వంచ అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ లో ఆదివారం రాత్రి పట్టణ పరిధి లోని పలు ప్రాంతాలలో గ్యార్మీ షరీఫ్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. వనమా కాలనీ లో నేతాజీ యువజన సంఘం అధినేత ఎస్ జె కె అహ్మద్ ఆధ్వర్యంలో జరుపగా, సబ్ స్టేషన్ ఏరియా లో బాబా డెకొరేషన్ ఆధ్వర్యంలో గ్యార్మీ వేడుకలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం పలువురు ముస్లిం లు ఈ గ్యార్మీ వేడుకలను నిర్వహించి, పేద వారికి తమ తహత్తుకు తగ్గట్టుగా భోజనాలు తినిపిస్తారు. అదే తరహా లో వనమా కాలనీ లో అహ్మద్ తన ఇరువురు కుమారులైన సుమాన్, అక్బర్, లతో పాటు కుటుంబ సభ్యులతో కలసి తన ఇంటి వద్ద ఈ వేడుకలు నిర్వహించారు. అంతే కాకుండ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులను పిలిచి, ఆలయ్ బాలయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన వేయి మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆ ప్రాంత ప్రజలు ఏంతో భక్తి శ్రద్దలతో ఈ గ్యార్మీ షరీఫ్ కార్యక్రమం లో పాల్గొన్నారు. అదే విదంగా పట్టణంలోని సబ్ స్టేషన్ కు సమీపంలో లో ఉన్న బాబా డెకొరేషన్ యజమాని యూసఫ్ కూడా ఈ గ్యార్మీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇల్లందు పట్టణానికి సమీపంలో లో ఉన్న సత్యనారాయణ పురం గ్రామంలో గల నాగుల్ మీరా దర్గా మాలిక్ లక్ష్మి నారాయణ తన అనుచరులతో ఈ గ్యార్మీ వేడుకలలో పాల్గొన్నారు. అంతకు ముందు పాల్వంచ లోని పలు మసీద్ లకు చెందిన ఇమామ్ లు ఈ గ్యార్మీ షరీఫ్ వేడుకలలో పాల్గోని ఈ పండుగ ప్రముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఖవ్వాలి కార్యక్రమం పట్టణ ప్రజలను ఆకర్శించింది. ఈ కార్యక్రమం లో పట్టణనికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం







# వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

## ■ సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు షేక్ హిమామ్



**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 28:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు షేక్ హిమామ్ అన్నారు. ఈరోజు 30 డివిజన్ సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం పెద్దోజు ఉపేంద్ర చారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో షేక్ హిమామ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో ప్రజలకు చాలా వాగ్దానాలు చేసింది ముఖ్యంగా వృద్ధాప్య పింఛన్లు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు ఇస్తామని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి గారు వాగ్దానం చేశారు అంతేకాకుండా మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 రూపాయల నెలకు చెల్లిస్తామని చెప్పారు చదువుకునే పిల్లలకు స్కూటీలు ఇస్తామని చెప్పారు ఖాళీ స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పారు ఎన్నో ప్రధానమైన వాగ్దానాలు చేసి ఆ వాగ్దానాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు ఎన్నికల ముందు ఒక బహిరంగ సభలో డిసెంబర్ 9న బ్యాంకులకు వెళ్లి పింఛను 4000 రూపాయలు తెచ్చుకోండి అని చెప్పడం జరిగింది. కానీ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తుంది కానీ ఇంత మటుకు ప్రధానమైన వాగ్దానాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. వెంటనే చేసిన వాగ్దానాలను అమలు చేయాలి. అలాగే 30 వ డివిజన్ లో గత నెల మంచి కంటి రామ్ కిషన్ రావు పార్కు ప్రక్కన నుండి దర్గా రోడ్డు నకు గత నెల 24వ తారీఖున గౌరవనీయులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారు సీసీ రోడ్డు వేయడానికి శంకుస్థాపన చేశారు. చాలా సంతోషం కానీ రోడ్డు వెడల్పు తగ్గించి పార్కుకు ప్రక్కన ఉన్న జాలిని తొలగించకుండా చిన్న రోడ్డుని వేస్తున్నారు వెంటనే దర్గా నుంచి ఒక పావు కిలోమీటర్ దూరం జాలిని తీసివేసి రోడ్డు వేస్తే అప్పుడు రోడ్డు విశాలంగా ఉంటుందని కింది నుంచి పైకి ఒకే లెవెల్ గా ఉంటుందని అందుకని జాలిని తొలగించి రోడ్డు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే రోడ్డును కూడా సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు ఇంటి ఇవతలకే వేయాలని అక్కడి వరకే పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు చెబుతున్నారు రోడ్డుని సుందరయ్య పార్కు దాకా వేయాలని కొద్దిదూరం వేస్తే రోడ్డు బాగోదని ప్రజలకు అనుకూలంగా ఉండదని ఆయన తెలిపారు. రోడ్డు పరిశీలించడానికి అధికారులు ఎవరూ రావడం లేదు కాంట్రాక్టర్లకు వదిలేశారు వారు నాసిరకం పనులు చేసే అవకాశం ఉంది కాబట్టి అధికారుల పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు పర్వేక్షిస్తూ రోడ్డు నిర్మించాలని రోడ్డు క్వాంటిటీ ఎంత వెడల్పు ఎంత హైట్ వేయాలో కాంట్రాక్టర్లకు అధికారులు చూపించాలని కోరారు. ఇంకా మున్నేరు వరద ముంపు బాధితులకు ఇంకా డబ్బులు చాలామందికి పడలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు 16500 బ్యాంకులలో పడని వారికి వెంటనే వేయాలని ఆయన కోరారు. అలాగే మున్నేరు వరదలు గురైన వారికి ఆస్తి నష్టపోయిన వారందరికీ మూడు లక్షల రూపాయలు వేయాలని ఆయన కోరారు. అంతేకాకుండా ఇళ్ల స్థలాలు లేనివారికి ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వాలని అలాగే ఇందిరమ్మ ఇళ్ల కోసం వార్డు సభల ద్వారా దరఖాస్తులు తీసుకొని ఎవరు నిజమైన అర్హులు ఉంటే వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలను కలుపుకొని ఆందోళనలు చేస్తామని ఆయన అన్నారు. ఈ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో 30 డివిజన్ శాఖ కార్యదర్శి యర్రా. నగేష్, తాళ్లూరి రామకృష్ణ, షేక్ లాల్ బి , సిఐటియు హమాలీ జిల్లా నాయకులు మద్ది శ్రీను, సుగ్గల హనుమంతరావు, షేక్ మదార్, పొదిల రాఘవయ్య, అమరపల్లి బుచ్చయ్య, జంగం నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో పులిగళ్ళ మాధవరావు ఆధ్వర్యంలో

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**ఇల్లెందు టౌన్ అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** స్థానిక మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిగళ్ళ మాధవరావు ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిపారు. ప్రభుత్వ వైద్యశాలలో క్యాజువాలిటీలో అడ్మిట్ అయి ఉన్న అనేక మంది రోగులకు పండ్లు, బ్రెడ్ పంచారు. ప్రభుత్వ వైద్యురాలు సాయి చరిష్మా కూడా పాల్గొని రోగులకు పండ్లు, బ్రెడ్ పంచారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలతో మమేకమై తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన సందర్భంగా రోగులకు పండ్లు పంచడం ఆనందంగా ఉందని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిరునవ్వుతోనే ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరించడం ఆయన పేద ప్రజల మనసుల్లో గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ప్రధానంగా పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడం ప్రత్యేక చూపుతున్నారని అన్నారు. ఇంకా అనేక అనేక పుట్టినరోజు వేడుకలు మంత్రి పొంగులేటి జరుపుకోవాలని అభిప్రాయపడ్డారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పత్రె శ్రీనివాస్, అదేర్ల రవి, సుమన్ పాల్గొన్నారు





## నవభూమి కథనంతో స్పందించిన వైద్య బృందం






**చర్ల అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కందిపాడు గ్రామంలో ఆరోగ్య శిబిరంలో వివిధ చిరు వ్యాధులకు వైద్యం అందించడం జరిగినది. జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్యం అందించటం జరిగినది. డాక్టర్ సందీప్ మాట్లాడుతూ నీటిని వేడి చేసి చల్లార్చిన తర్వాతే త్రాగాలని.ఇంటి చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని. ఆహార పదార్థాలు వేడివేడిగా ఉన్నప్పుడే తినాలని తెలియజేశారు. ఎవరికైనా జ్వరం వచ్చినట్లయితే అశ్రద్ధ చేయకుండా ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చి చూపించుకోవాలని తెలియజేశారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరిగి ఆరోగ్య సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వేణుగోపాలకృష్ణ, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్ మలేరియా టెక్నికల్ ఆఫీసర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు స్వరూప ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్టి నాయుడి చిల్లర డ్రామాలు అట్టర్ ప్లాప్ అయ్యాయి

- ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఘాటైన వ్యాఖ్యలు








**ఖమ్మనగరం, నవభూమి, అక్టోబర్28:** కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఆశపడి ప్రజలు మోసపోయారని, హామీ ఇచ్చిన పథకాలను అమలు చేయడం చాతకాకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ మొదలుపెట్టారని, చిట్టి నాయుడి చిల్లర డ్రామాలు అట్టర్ ప్లాప్ అయ్యాయంటూ ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మధుసూధన్ మాట్లాడుతూ బి.ఆర్.యస్ నాయకులు, కార్యకర్తలపై కుట్రలు చేయడమే కాంగ్రెస్ పార్టీ పని తీరుగా ఎజెండా పెట్టుకుని పనిచేస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేకతతో సతమతం అవుతూ కేటీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేక రేవంత్ రెడ్డి రకరకాలు కుట్రలు చేస్తున్నారన్నారు. నిజాలు బయటికి రావడంతో చిట్టి నాయకుడు చిల్లర డ్రామా అట్టర్ ప్లాప్ అయిందని, కుటుంబ వేడుకను రేవ్ పార్టీగా చిత్రీకరించిన ముఖ్యమంత్రి తెలంగాణకు సియంగా ఉండడం మన దురదృష్టం అన్నారు. రాజ్ పాకాల, విజయ్ మద్దూరి అనే స్నేహితులు ఇద్దరు అమెరికా నుండి వచ్చిన వాళ్ళు పండుగలకు కుటుంబ సమేతంగా దావత్ చేసుకోవడం మన తెలంగాణ సాంప్రదాయమని, కుటుంబ వేడుక జరుగుతుంటే అల్లరి చేయమని ముఖ్యమంత్రే డైరెక్షన్ చేయడం దారుణమన్నారు. కొత్త ఇల్లు ప్రారంభోత్సవం వేడుక పై దుష్ప్రచారం చేశారని, మీడియా అధినేతలు ఇళ్లల్లో పండుగ చేసుకోరా..? దమ్ముంటే కేటీఆర్ విసురుతున్న సవాళ్లు స్వీకరించండని, మీ స్కాముల్లు,స్కీమ్ లు అవినీతి కాకుంటే నిరూపించండన్నారు. డ్రగ్స్ దందా చేస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడటం విడ్డురంగా ఉందని, బి.ఆర్.ఎస్ పార్టీని ఎదురుకోలేక కాంగ్రెస్,బీజేపీ కలిసి రాజకీయం చేస్తున్నారన్నారు. ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీ డ్రగ్స్ అన్నారని తర్వాత ఎక్సైజ్ వాళ్ళు వెళ్లి ఏమి దొరకలేదని తెలిపారని అనినారు. 450 ఎమ్ ఎల్ ఫారెన్ లిక్కర్ ఎక్కువ ఉందని తెలిపారన్నారు. చిల్లర మాటలే కాదు చిల్లర వేషాలకు చిరునామా అయిన చిట్టినాయుడు మరోసారి అభాసుపాలయ్యారన్నారు. ఖమ్మం జిల్లా బి.ఆర్.యస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ అధ్యక్షన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని రాజకీయంగా ఎదుర్కోలేక డ్రగ్స్ పేరిట కేటీఆర్ గారి పై వారి కుటుంబ సభ్యులపై జరుగుతున్న రాజకీయ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ మీడియా సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీనియర్ పార్టీ నాయకుడు ఆర్.జె.సి కృష్ణ, బి.రెడ్డి నాగచందర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, లీగల్ సెల్ బిచ్చల తిరుమల రావు, రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, పగడాల నరేందర్, లింగన్న బోయిన సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కమటం ఆధ్వర్యంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు





**అశ్వాపురం అక్టోబర్ 28 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులు కేక్ లు తినిపించుకున్నారు. మొండికుంట లోని ప్రభుత్వ దవాఖానలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్డు పిల్లలకు పండ్లు, బిస్కట్లు అందచేశారు. అనంతరం అంగన్వాడి కార్యలయంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పాల్వంచలో మంత్రి పొంగులేటి జన్మదినం సందర్బంగా
## పలు సేవా కార్యక్రమాలు రక్త దానం చేసిన కొత్వాల

- మంత్రి పొంగులేటి శ్రీనన్న వ్యక్తి కాదు.. ఓ శక్తి
- రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల





**పాల్వంచ అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక వ్యక్తి కాదు శక్తి అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పొంగులేటి జన్మదినం సందర్బంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. జగన్నాథపురం లోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి లో బర్త్ డే కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు రొట్టెలు పంచిపెట్టారు. రక్త దాన శిబిరం నిర్వహించి, కార్యకర్తలు రక్త దానం చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ పొంగులేటి సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితం ఆరంభించి, పార్లమెంట్ సభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా అంచెలంచలుగా ఎదిగారని అన్నారు.

**రక్తదానం చేసిన మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం లో కొత్వాల పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు జాలె జానకి రెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసుదేవరావు, మహిపతి రామలింగం, ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, బద్ది కిషోర్, సాదం రామకృష్ణ, బాలినేని నాగేశ్వరరావు, వై. వెంకటేశ్వరరావు, చింతా నాగరాజు, కందుకూరి రాము, జాలె కరుణాకర్ రెడ్డి, పాబోలు నాగేశ్వరరావు, కాపర్తి వెంకటా చారి, చాంద్ పాషా, శాంతి వర్ధన్, గంధం నరసింహారావు, వాసుమల్ల సుందర్ రావు, సందు ప్రభాకర్, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సాయిస్ఫూర్తికి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక అవార్డు

## ఎంపీ బండి పార్థసారధి రెడ్డి అభినందనలు



**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 28 :** మండల పరిధిలోని గంగారం లో ఉన్న సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ఎక్సెంట్ అడ్మినిస్ట్రేషన్, క్వాలిటీ ఎడ్యుకేషన్ అండ్ ప్లేస్ మెంట్స్ అవార్డు-2024 ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరు శేషకర్ణ కుమారి ఈ అవార్డును బెంగళూరులో అందుకున్నారు.(ఇండియా ఎలైట్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అవార్డులు అండ్ కాన్ఫరెన్స్-2024వారిసౌజన్యంతో అవార్డు ప్రధానం చేయబడిది. జాతీయ స్థాయి అవార్డు లభించినందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి ,విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద ప్రిన్సిపాల్ ను విభాగాధిపతులను, బోధన,బోధనేతర సిబ్బందిని, వర్చువల్ రియాలిటీ సిస్టమ్ ద్వారా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవార్డు 23సంవత్సరాలుగా మానవ వనరుల అభివృద్ధి పట్ల అచంచలమైన నిబద్ధతతో విద్య, సామాజిక కార్యక్రమాలలో సేవలందిస్తున్నందుకు గుర్తింపుగా లభించిందని శేషరత్నకుమారి అన్నారు. 2025అక్టోబర్-25న ఈ జాతీయ స్థాయి అవార్డు ఇండియా ఎలైట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషనల్ ఎక్సెన్స్ అవార్డ్స్ కాన్ఫరెన్స్-2024,పద్మ శ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సి.ఆర్.చంద్రశేఖర్ సంయుక్తాధ్వార్యంలో అందజేయబడిందన్నారు . అత్యంత విశ్వసనీయత కలిగిన భవిష్యత్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజీ అఫ్ ది ఇయర్-2024 తెలంగాణ గా గుర్తింపు లభించింది అన్నారు.

జాతీయ స్థాయి ఇండియా ఎలైట్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అవార్డుల కాన్ఫరెన్స్-2024 సౌజన్యంతో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు అంకితభావంతో పని చేసినందుకు ప్రోత్సాహకంగా అవార్డును అందించారన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇస్తూ విద్య పట్ల ప్రేరణ కలిగించినందుకు ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును పొందామన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో నూ భారత సేవా రత్న అవార్డు వచ్చిందని చెప్పారు. ఈ అవార్డు రావడం అరుదైన సంఘటనగా భావిస్తున్నానని ఇందుకు కారకులైన వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సమాజం పట్ల తమ కళాశాలకు ఉన్న అంకితభావానికి గుర్తింపుగా ఈ అవార్డు రావడం మరింతగా బాధ్యతలు పెరిగాయన్నారు. శ్రద్ధా శక్తులతో తమ అధ్యాపక బృందం విద్యార్థినీ, విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతారన్నారు. ఉన్నత ప్రమాణాలు పాటించి మరిన్ని అవార్డులు అందుకుంటామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరు శేషరత్నకుమారి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమమైన కళాశాలగా గుర్తిస్తూ జాతీయ స్థాయి ఇండియా ఎలైట్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అవార్డులు కాన్ఫరెన్స్-2024 లభించడం సంతోషకరమన్నారు. తమ కళాశాల పనితీరుకు ఇది గీటురాయన్నారు. అవార్డు రావడానికి అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని ఆమె వివరించారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ,విద్యార్థులు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.







# రైతు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

- షరతులు లేకుండా రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలి
- రైతు భరోసా ఖరీఫ్-రబీ సీజన్ కలిపి రూ.15,000 రైతు ఖాతాలో జమ చేయాలి
- 58 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క రైతుకు నెలకు రూ.10,000 పెన్షన్ ఇవ్వాలి
- ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- ఏఐపికెఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ డిమాండ్




**ములకలపల్లి అక్టోబర్ 28 నవభూమి:** ములకలపల్లి మండల కేంద్రంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సంఘ మండల కమిటీ సభ్యులు కారం వెంకటేష్ అధ్యక్షతన సోమవారం నాడు మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం నుండి భారీ ప్రదర్శనతో మండల కేంద్రం లో తహసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించి, తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి.మండల తహసిల్దార్ జి పుల్లారావు కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం భద్రాద్రి జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్ పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్ పంటలన్నిటికీ స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రతిపదికన కనీస మద్దతు ధరలు నిర్ణయించే ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటుచేసి కొనుగోళ్లు అన్ని జిల్లా, మండల కేంద్రంలో వేగవంతం చేయాలని, వ్యవసాయ మార్కెట్లో దళారుల అక్రమ దోపిడి అరికట్టాలని, తేమ పేరుతో పంట ధరలు తగ్గించరాదని, అకాల వర్షాలకు తడిసిన పత్తి, వరి, మొక్కజొన్న ను ప్రభుత్వం ఎం ఎస్ పి ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, పంట ఉత్పత్తులు తడవకుండా ప్రభుత్వమే టార్పాలిన్ పరదాలను ప్రభుత్వమే ఉచితంగా రైతులకు సరఫరా చేయాలని, ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, ఎన్నికల ముందు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా ఖరీఫ్ రబీ సీజన్ కు కలిపి 15000 రైతు ఖాతాలు జమ చేయాలి, దొడ్డ, సన్న, ధాన్యాలతో పాటు రైతులు పండించిన అన్ని పంటలకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని,58 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు, వ్యవసాయ కార్మికులకు పెన్షన్ నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని,రైతు బీమా, పంటల బీమాకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని, ధరణి సమస్యలు పరిష్కరించి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం లో రాష్ట్రంలో 1.60 కోట్ల ఎకరాలలో పంటలు సాగుతున్నాయని అందులో వరి 65 లక్షల ఎకరాలలో సాగవుతున్నదని, రాష్ట్రంలో పత్తి సాగు 43.76.043 లక్ష్యాల ఎకరాలలో సాగయింది. దిగుబడి 25.33 లక్షల టన్నులు వస్తుందని అంచనా. ఈ విధంగా పత్తి వారితో పాటు అన్ని పంటలు అంచనాలకు తక్కువగా సాగాయని,కాలం రైతుకు సహకరిస్తుందని నిపుణులు ప్రకటించినప్పటికీ గతి తప్పిన వాతావరణ మార్పులతో అతివృష్టి,అనావృష్టి వరదలు రావడం వల్ల పంటలు బాగా దెబ్బతిన్నాయి అని పంట రక్షణకు రైతులు పెట్టుబడులు పత్తికి ఎకరానికి సుమారు రూ.40-60 వేల వరకు,వరికి ఎకరానికి రూ.30 వేల రూపాయలు వరకు ఇతర పంటలకు అంచనాకు మించి పెట్టుబడి పెట్టారు అని ఇంత పెట్టుబడి పెట్టిన దిగుబడి సగమే వచ్చే పరిస్థితి వుందని ఇలాండి పరిస్థితులలో ప్రభుత్వం మాత్రం పంట నష్టపోయిన ప్రతి పంటకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి 33 శాతం పంట నష్టపోయిన నష్టపరిహారం అందిస్తామని చెప్పిన ప్రభుత్వాలు 50% నష్టపోయిన,పంట పూర్తిగా నష్టపోయిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం రైతులకు అందించడం లేదని మండిపడ్డారు. పత్తి ఎకరానికి 10,12 క్వింటాలు రావాల్సింది పోయి కనీసం 3-5 క్వింటాలు రావడంలేదనీ,ఇలాంటి పరిస్థితుల్లో రైతులు పండించిన పంటలన్నిటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని. కేంద్రం ప్రకటించిన ఎం ఎస్ పి ధరలు తక్కువగా ఉన్నా యని స్వామినాథం కమిషన్ సిఫారసు ప్రకారం పత్తికి క్వింటా కు రూ.18,500,వరి క్వింటా కు రూ.5000 ఎంఎస్పి నిర్ణయించాల్సి ఉంది అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా నిర్ణయించనందునే రైతు నష్టపడి అప్పుల పాలై ఆత్మహత్యలు పాలవుతున్నాడు అని మాట్లాడారు. గత ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అనేక హామీలు ఇచ్చి గెలిచిన రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం,కేంద్రంలో మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి. వ్యవసాయాన్ని రక్షించుటకు తగిన చర్యలు చేపట్టాలి. రైతులు ఆదాయానికి మొదటిది పంట ఉత్పాదకాలకు సబ్సిడీలు గాని,ఉచితంగా విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు మరియు పనిముట్లు సరఫరా చెయ్యాలి. పాత అప్పులు రద్దుచేసి కొత్తగా వడ్డీ లేని రుణాలు సకాలంలో ఇవ్వాలని. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం సమగ్ర ఖర్చుల మీద 50% లాభం కలిసి పంటలకు కనీస మద్దతు ధన నిర్ణయించి ప్రభుత్వ సంస్థలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రుణమాఫీ ఆర కోరగానే అమలవుతున్నది అని రైతు భరోసా,పంట నష్టపరిహార గురించి మాటలే గానీ,చేతల్లో లేవు అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటలకు మద్దతు ధర,రైతు సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మొలకలపల్లి అనప రెడ్డి పల్లి సంయుక్త మండలాల కార్యదర్శి కోర్స రామకృష్ణ,అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు,అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ములకలపల్లి మండల కార్యదర్శి యారగొర్ల రామారావు,పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు నూపా సరోజిని పార్టీ మండల కమిటీ సభ్యులు బండారు నాగేంద్రబాబు,ఈసం శివ కీసరి గోపాలరావు,బాబురావు వెల్కమ్ కన్నారావు కురుసం ముఖేష్,వెల్కమ్ వెంకటేష్ ,ఎస్ కే ఇబ్రహీం,కాకా బాబురావు, కొండ్రం వెంకటేష్,మడకం నవీన్ మరియు శ్రీను తుదితరులు పాల్గొన్నారు.



